


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 166 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


## అమరావతి నిర్మాణం

# కొత్త నిర్ణయం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు రుణం మంజూరు చేసింది. ఇటు టెండర్ల ప్రక్రియ తుది దశలో ఉంది. మార్చి 15 నుంచి పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇదే సమయంలో గతంలో స్థలాలు కేటాయించిన కేంద్ర సంస్థలకు వాటిని రెన్యువల్ చేస్తున్నారు. ఇక.. రాజధానికి కీలకంగా భావిస్తున్న ఓఆర్ఆర్ నిర్మాణం లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

**ప్రభుత్వ నిర్ణయం :** అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణంలో ప్రభుత్వం భూ సేకరణకు సిద్దమైంది. ఇందు కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించింది. అమరావతి నుంచి ఓఆర్ఆర్ వెళ్లే అయిదు జిల్లాల్లో భూసేకరణ కు సంబంధించి ప్రభుత్వం వీరికి బాధ్యతలు అప్పగించింది. 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా 189.9 కిలోమీటర్ల మేర ఈ రింగ్‌రోడ్డు నిర్మాణం కానుంది.ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా అమరావతి ఓఆర్?ఆర్ వెళుతోంది. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లుగా అధికారులు ఖరారు చేసారు.

**మూడు ఎలైన్ మెంట్లు :** ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఇటీవల 189.9

మిగతా 2

# 11 మందితో వచ్చి నిమిషాలు

## మళ్లీ తగులుకున్న షర్మిల!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు నుంచీ వైసీపీ అధినేత జగన్ పై రాజకీయ పోరాటంతో పాటు వ్యక్తిగత విమర్శలు చేస్తూ విరుచుకుపడుతున్నారు ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల. కూటమిని మించి ఆమె వైసీపీపై

మిగతా 2

# వైసీపీపై పవన్ ఫన్నీ కామెంట్స్

## జర్మనీకి జగన్‌కి లింకు పెట్టిన సేనాని




**అమరావతి, విశ్వంవాయిస్**

సినిమాల్లో కామెడీ సీన్స్ పండించే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పాలిటిక్స్ లో తొలిసారి ఫన్నీ కామెంట్స్ చేశారు. రాజకీయాల్లో ప్రవేశించిన నుంచి ఆవేశంగా మాట్లాడుతూ సమస్యలపై సీరియస్ గా రియాక్ట్ అయ్యే వారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆయన నోట మాటలు వచ్చాయంటే అవి ప్రత్యర్థులను చీల్చిచెండాడ టమే.. కానీ, ఆయనలో తొలిసారి

మిగతా 2

# క్రమశిక్షణ లేకపోతే శిక్షే!

## ఫైబర్ నెట్ వివాదంలో అనూహ్య మలుపులు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీ ఫైబర్ నెట్ వివాదంలో అనూహ్య మలుపులు చోటుచేసుకున్నాయి. ఎండీ దినేష్ కుమార్ పై చైర్మన్ జీవీ రెడ్డి బహిరంగ విమర్శలు చేసిన తర్వాత ప్రభుత్వం ఈ వివాదంపై సీరియసుగా ఫోకస్ చేసింది. మంత్రి బీవీ జనార్దన్ రెడ్డిని రంగంలోకి దింపి వాస్తవాలు తెలుసుకోవాలని ఆదేశించింది. ఇక మరోవైపు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేకపోవడంతో చైర్మన్ జీవీ రెడ్డి రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామాను తక్షణం ఆమోదించిన ప్రభుత్వం, ఆ

మిగతా 2

# కొణెదల నాగబాబు అనే నేను.. ఇంకెంతో కాలం లేదు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

జనసేన ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెండో సోదరుడు కొణెదల నాగేంద్రబాబు అలియాస్ నాగబాబుకు పదవీ యోగం పట్టనుందని అంటున్నారు. త్వరలో ఏపీలో జరిగే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు బెర్త్ కన్ఫాం అయిందని చెబుతున్నారు. మార్చి 29న ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవనున్నాయి. ఇందులో టీడీపీ సీనియర్ నేతలు యనమల రామక్రిష్ణుడు, పరుచూరి అశోక్ బాబు వంటి సీనియర్లు ఉన్నారు. అయితే ఖాళీ అయ్యే స్థానాలకు మార్చి 20న ఎన్నికలు జరగనున్నాయి. సభలో కూటమికి బలం ఉన్నందున ఏకగ్రీవమయ్యే చాన్స్ ఉంది. అయితే కూటమిలో మూడు పార్టీల్లో ఏ పార్టీకి ఎన్ని ఎమ్మెల్సీలిస్తారు? అనేది ఇంట్రస్టింగుగా మారింది. అయితే ఐదు ఖాళీల్లో జనసేన కోటాలో నాగబాబుకు అవకాశం పక్కా అనేది తెలుస్తోంది. దీంతో ఆయనకు పదవీ యోగం పట్టనుందని జనసేన శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్సీలతోపాటు నామినేటెడ్ పోస్టులల్లో మూడు పార్టీల వారికి అవకాశం ఇవ్వాలని ముందుగా నిర్ణయించుకున్నారు. ఈ ప్రకారం గతంలో రెండు ఎమ్మెల్సీలకు ఉప ఎన్నికలు

మిగతా 2

# ‘అసెంబ్లీకి హాజరు’

## కేసీఆర్ కు ఒక రూల్..? జగన్‌కు ఒక న్యాయమా..?



**అమరావతి, విశ్వంవాయిస్**

తెలుగు రాష్ట్రాల అసెంబ్లీల్లో బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం వచ్చింది. ఈ నెల 1నే కేంద్ర ప్రభుత్వం సాధారణ బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. నిరుడు ఈ సమయంలో ఎన్నికల నేపథ్యంలో కేంద్రం, తెలంగాణ, ఏపీలోనూ బడ్జెట్ ను తాత్కాలికంగా పెట్టారు. ఈసారి మూడు చోట్లా పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సోమవారమే బడ్జెట్

మిగతా 2

## గ్యాస్ డోర్ డెలివరీలో అదనపు

# చార్జీల వసూళ్లు చేస్తే ఉపేక్షించేది లేదు

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న మార్చి ఒకటో తేదీ నుండి గ్యాస్ డోర్ డెలివరీలో అదనపు చార్జీలు వసూళ్లు చేస్తున్నారని మాట వినపడకూడదని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులను డోర్ డెలివరీ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం జిల్లాలో ఉన్న 31ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు వారి సంబంధిత డెలివరీ సిబ్బందితో స్థానిక గోదావరి భవన్ నందు సమావేశం నిర్వ హించి అదనపు డోర్ డెలివరీ చార్జీలు వసూళ్ళు, గ్యాస్ డోర్ డెలివరీ వద్ద తూనికలు ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం పేదలకు మేలు చేకూర్చాలనే ప్రధాన సంకల్పంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా దీపం 2 పథకాన్ని ప్రవేశపెట్టిందని ఇటీవల కాలంలో కోనసీమ జిల్లా ఎల్పిజి గ్యాస్ విని యోగదారుల నుంచి అదనపు డోర్ డెలివరీ చార్జీలు వసూలు చేస్తు న్నారని జిల్లా నుండి 70 శాతం మంది

మిగతా 2

# వైసీపీలో ‘జగన్ సేన’

## జనసేనకు పోటీగా కొత్త పాలసీ ..!



**అమరావతి, ౦ విశ్వంవాయిస్ న్యూస్**

గతంలో వలంటీర్లను నమ్ముకుని చేసిన పొరపాట్లను తిరిగి చేయకుండా.. ఇప్పుడు కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పేరుతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు కానుందా? దీనికి సంబంధించి అంతర్గత చర్చలు జరుగుతున్నా యా? త్వరలోనేకార్య రూపం దాల్చే అవకాశం ఉందా? అంటే.. ఔననే అంటు న్నాయి వైసీపీ వర్గాలు. ప్రాథమిక సమాచారం మేరకు.. దెబ్బతిన్న పార్టీని తిరిగి నిలబెట్టేందుకు

మిగతా 2

## వంశీకి వరుస

# ఎదురుదెబ్బలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి వరుస ఎదురుదెబ్బలు తగులు తు న్నాయి. ఈ రోజు ఆయనకు వ్యతిరేకంగా వచ్చిన రెండు అప్డేట్స్ వంశీని మరింత ఇబ్బంది పెట్టేవే అంటున్నారు. ప్రస్తుతం

మిగతా 2

# చేపలు పట్టడం నేర్పుతాం

## గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

గవర్నర్ రాష్ట్రంలో ప్రజలకు నైపుణ్యాలను నేర్పించడం ద్వారా.. పేదలను ఉన్నత స్థాయికి తీసుకురావాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఉందని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజలకు నైపుణ్యాలను

మిగతా 2

# గోవా సీఎం పవన్ ?

## డిప్యూటీ సీఎం కామెంట్స్‌కు కౌంటర్‌గా ఎక్స్‌లో మాజీ మంత్రి అంబటి రాంబాబు



**అమరావతి, విశ్వంవాయిస్**

ఏంటి టైటిల్ చూసి షాక్ అయ్యారా? ఏపీ డిప్యటీ సీఎం పవన్ కల్యాణ్ గోవా సీఎం ఎలా అయ్యారని తికమక పడుతు న్నారా? అదంతా వైసీపీ రియాక్షన్ అండీ బాబు.. జగన్ జర్మనీ వెళ్లాలంటూ జనసేనాని పవన్ పేల్చిన మాటల తూటాలు ప్రతిపక్షం వైసీపీని తీవ్రంగా తాకాయనిపిస్తోంది. పవన్ కామెంట్స్ చేసిన వెంటనే రంగంలోకి దిగిపోయింది వైసీపీ. సోషల్ మీడయాలో యాక్టివ్ గా ఉండే మాజీ మంత్రి అంబటి రాంబాబు డిప్యూటీ సీఎం కామెంట్స్ కు కౌంటర్‌గా

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## హిందీ రుద్దొద్దు!

'పదవీ వ్యామోహాలు కులమత భేదాలు/ భాషాద్వేషాలు చెలరేగే నేడు/ ప్రతి మనిషి మరియొకని దోచుకొనేవాడే/ తన సౌఖ్యం తన భాగ్యం చూచుకొనేవాడే' అంటారు మహాకవి శ్రీశ్రీ. కుల, మత, భాషా, సాంస్కృతికంగా వైవిధ్యభరితమైన దేశం మనది. భాషశౌ% జీవ, భౌతిక, సామాజిక, మనో వైజ్ఞానిక లక్షణాల సమాహారం. భిన్న భాషలు, భిన్న కులాలు, విభిన్న సంస్కృతులను ఐక్యం చేసే ఏకాత్మ మన భారతీయత. ఈ ఐక్యతను దెబ్బతీసేందుకు, ఏకాత్మ మూల వేరును పెకలించేందుకు మతోన్మాద శక్తులు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. 2025 నాటికి భారత్‌ను హిందూ రాష్ట్రంగా మార్చాలన్న ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాలో భాగమే బిజెపి తెరపైకి తెచ్చిన త్రిభాషా సూత్రం. దేశ వైవిధ్యాన్ని విచ్ఛిన్నం చేసే విధంగాశౌ% దేశవ్యాప్తంగా హిందీ అమలు కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోంది. "హిందీ, హిందూ, హిందుస్థాన్" వంటి ఆర్‌ఎస్‌ఎస్ దృష్టి కోణాన్ని రుద్దడం ఆమోదయోగ్యం కాదు' అని సీతారాం ఏచూరి గతంలోనే చెప్పారు. 'దేశంలో అనేక భాషలున్నాయని, ఒకే భాషను దేశభాషగా పేర్కొనలేమని, ఉన్నత విద్యాసంస్థల్లో హిందీని ప్రధాన బోధనా భాషగా నిర్వహించలేమని' కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టంగానే చెప్పారు. అయినాశౌ% బిజెపి సామ దాన భేద దండోపాయాలను ప్రయోగిస్తూనే వుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి హిందీ యేతర భాషలు మాతృభాషగా గలవారి సంఖ్యే ఎక్కువ. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ అధికారికంగా గుర్తించిన 22 భాషల్లో హిందీ కూడా ఒకటి. అంతకు మించి హిందీకి ఎటువంటి ప్రత్యేకతనూ రాజ్యాంగం కల్పించలేదు. మరి హిందీకి కామన్ లాంగ్వేజ్ హోదా ఎప్పుడు వచ్చిందో కేంద్ర ప్రభుత్వమే చెప్పాలి. ఇలాంటి ప్రమాదాన్ని ముందే ఊహించిన రాజ్యాంగ నిర్మాతలుశౌ%8వ షెడ్యూల్‌లో 14 భాషలను చేర్చారు. ఇవి తర్వాత 22కు చేరాయి. అనుసంధాన భాషగా ఇంగ్లీష్‌ను కొనసాగించారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక అవసరాలను తీర్చేవిధంగా హిందీని అభివృద్ధి చేయాలని అంటూనే సంస్కృతీకరించేందుకు పూనుకున్నారు. 'కాలం చెల్లిన సంస్కృతంతో హిందీని సజీవం చేయాలనుకోవడం మొరటు ప్రయత్నం' అని భాషా నిపుణులు చెబుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి హిందీ రాష్ట్రాల్లో అవధి, భోజ్‌పురి, మైథిలి, మగధ వంటి భాషలు మాట్లాడేవారే అధికం. ఈ భాషల్లో సుసంపన్నమైన సాహిత్యం విలసిల్లింది. 'రామ్‌చరిత మానస్'ను తులసీదాస్ అవధి భాషలోనే రాశారు. ఇలాంటి సాహితీ సంపద కలిగిన భాషలన్నిటినీ హిందీలో కలిపేశారు. అయినాశౌ%హిందీ యేతర భాషలు మాట్లాడేవారు 60 శాతం పైగా వుండటం గమనార్హం. అయినా, హిందీని రాష్ట్రాలపై రుద్దుతూ పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదన చేయడమంటే, దేశ వైవిధ్యంపై ప్రత్యక్ష దాడికి పూనుకోవడమే. గతంలో స్థానిక భాషతో పాటు 'కర్డ్' అన్న ఆంగ్ల పదానికి బదులుగా 'దహీ' అన్న హిందీ పదం వాడాలని ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఆదేశించడంశౌ%హిందీని బలవంతాన రుద్దడమేనని తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు 'నహీ టు దహీ' అనే నినాదాన్ని ముందుకు తెచ్చాయి. తాజాగా జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపి)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం తీవ్రరూపం దాల్చుతోంది. ఎన్‌ఈపి పేరుతో తమపై హిందీని బలవంతంగా రుద్దేందుకే ప్రయత్నిస్తున్నారని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేశారని తమిళనాడు గట్టిగా చెబుతోంది. స్థానిక మాతృభాషతో పాటు హిందీని అధికారిక భాషగా గుర్తించడం వల్ల స్థానిక యువతకు ఒరిగేదేమీ లేదని, మారుతున్న ప్రపంచానికి ఆంగ్లభాష అవసరం గురించి అన్ని రాష్ట్రాలూ చెబుతున్నాయి. ఇప్పటికే దేశంలోని విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర భయాందోళనలతో వున్నారు. యువతకు నష్టం జరిగే ఎలాంటి ప్రయత్నమూ సమాజానికి మేలు చేయదని విశ్లేషకులూ చెబుతున్నారు. గతంలో జరిగిన హిందీ వ్యతిరేక ఆందోళనల నుంచి బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకుంటే దేశ ఐక్యతకు, భారతీయత బలోపేతానికి మార్గం సుగమం అవుతుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## కొత్త నిర్ణయం

కిలోమీటర్ల ఓఆర్ఆర్‌కు ఆమోదం తెలిపింది. కాగా, విజయవాడ తూర్పు బైపాస్ అవసరం లేదని తేల్చేసింది. దానికి ప్రత్యామ్నాయంగా రెండు లింక్ రోడ్లను నిర్మించేందుకు అవకాశం కల్పించింది. చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిలో విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజ నుంచి తెనాలి సమీపంలోని నందివెలుగు వరకు 17 కిలోమీట ర్ల మేర ఆరు వరుసల అనుసంధాన రహదారిని నిర్మించేందుకు ఆమోదం లభించింది. ఇప్పటికే ఎన్హెచ్ఏఐ ఈ ప్రతిపాదనలో భాగంగా మూడుఎలైన్‌మెంట్లను ప్రభుత్వానికి సమర్పించింది.

## 11 మందితో వచ్చి నిమిషాలు

విమర్శలు చేస్తున్నారు! ఈ నేపథ్యంలో.. జగన్ అండ్ కో ఈ రోజు అసెంబ్లీకి వచ్చిన విషయంపై షర్మిల తనదైన శైలిలో స్పందించారు. అవును... ఏపీ అసెంబ్లీ సమావేశాలు నేడు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. తనతో పాటు మిగతా 10 మంది ఎమ్మెల్యేలను వెంటబెట్టుకుని వచ్చారు. ఈ సందర్భంగా... తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సభలో నినాదాలు చేశారు. అనంతరం గవర్నర్ ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసి, బయటకు వెళ్లిపోయారు. ఈ సందర్భంగా స్పందించిన ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల... జనాలు ఛీ కొడుతున్నా వైసీపీ అధ్యక్షులు జగన్ తీరు మాత్రం మారలేదని మొదలు పెట్టారు. అనంతరం.. "11 మంది ఎమ్మెల్యేలతో కలిసి 11 నిమిషాలు ఉండటానికా అసెంబ్లీకి వచ్చింది..? ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా..? సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో అటెండెన్స్ కోసం వచ్చారా..?" "కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హోదానే కావాలా..?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా... ప్రజల శ్రేయస్సు కంటే.. మీకు పదవులే ముఖ్యమని అసెంబ్లీ సాక్షిగా నిరూపించుకున్నారని షర్మిల మండిపడ్డారు. ప్రజాసమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే .. మంగళవారం నుంచి అసెంబ్లీకి వెళ్ళాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే... సభకు వెళ్ళే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు రాజీనామాలు చేయాలని షర్మిల మరోసారి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకంటే ముందు... గవర్నర్ ప్రసంగంపై షర్మిల విరుచుకుపడ్డారు. ఇందులో భాగంగా... గవర్నర్ ప్రసంగంలో పసలేదని.. దిశా-నిర్దేశం అంతకన్నా లేదని.. అన్ని అర్థసత్యాలు, పూర్తి అబద్ధాలని షర్మిల విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన లేదని ఆమె అన్నారు. పదే పదే సంక్షేమం, పునరుజ్జీవనం అంటున్నారే కానీ ఎప్పటి నుంచి అమలు చేస్తారో క్లారిటీ లేదని.. ఇచ్చిన గ్యాస్ సిలిండర్ తప్ప మిగతా 5 హామీలపై స్పష్టత లేదని.. మనుషులు, వనరులు, చేపలు అంటూ సామెతలు చెప్పారు తప్పిస్తే.. బాబు విజన్ 2047కి దమ్ము లేదని.. 8 నెలల పాలన కాలయాపన తప్పా ఎక్కడా కమిటిమెంట్ కనిపించలేదని షర్మిల నిప్పులు చెరిగారు. ఇదే సమయంలో.. హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని చెప్పిన షర్మిల... అసలు రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి ఎక్కడొచ్చాయి..? 4 లక్షల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎవరికిచ్చారు..? తొలి సంతకం పెట్టిన డీఎస్సీకి అసలు నోటిఫికేషన్ అయినా ఇచ్చారా..? ఆరోగ్య శ్రీ బకాయిలు ఎప్పుడు చెల్లించారు..? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా... కొత్త సీసాలో పాత సారా అనే సామెత లెక్క కూటమి మ్యానిఫెస్టోనే గవర్నర్ చదివారు తప్పిస్తే.. కొత్త అంశాలు ఒక్కటి లేవని షర్మిల విరుచుకుపడ్డారు!

## ఫన్నీ కామెంట్స్

గోదావరి చమత్కారం కనిపించింది. ప్రతిపక్ష హోదా కోసం పట్టుబడుతున్న వైసీపీ అధినేత జగన్ తన పంతం నెరవేర్చుకోవాలంటే జర్మనీ వెళ్లడం ఒక్కటే మార్గమని సేనాని వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తి రేపుతున్నాయి. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదంటూ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతిపక్ష నేత వైసీపీ అధినేత జగన్ పై పంచులేశారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం బీఏసీ సమావేశానికి హాజరైన పవన్ మధ్యలో మీడియాతో కాసేపు మాట్లాడారు. ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేసినా వైసీపీ ప్రతిపక్ష హోదా కావాలంటూ మారం చేయడం సరికాదన్నారు. ఈ ఐదేళ్లు ప్రతిపక్ష హోదా కోసం ఎదురుచూడటం వేస్ట్ అంటూ తీసిపారేశారు. ఇదే క్రమంలో మీడియా ప్రతినిధులు మరోసారి రెట్టించి ప్రశ్నలు వేయడంతో పవన్ లో గోదావరి చమత్కారం బయటకు వచ్చింది. "మీరేమో సీట్లు లెక్కచెప్పి హోదా ఇవ్వలేమంటున్నారు. వారేమో ఓట్ల శాతం ఎక్కువగా ఉన్నందున తామే ప్రతిపక్షం అంటున్నారు" అంటూ విలేకర్లు ప్రశ్నించడంతో పవన్ తనదైన స్టైల్ లో పంచులేశారు. ఓట్ల శాతం ఆధారంగా సీట్లు వచ్చే పద్ధతి మన దేశంలో లేదని.. అలా కావాలంటే జర్మనీ వెళ్లాల్సివుంటుందని చమత్కరించారు.

## 'అసెంబ్లీకి హాజరు'

సమావేశాలు మొదలయ్యాయి. అటు ఏపీ, ఇటు తెలంగాణలో ప్రతిపక్ష నేతలకు సంబంధించి ప్రధాన అంశం వారు అసెంబ్లీకి వస్తారా? రారా? అనే.. తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చిందే ఒక్కసారి. అది కూడా ప్రమాణ స్వీకారం చేసి వెళ్లిపోయారు. అనంతరం అరుదైన సందర్భంగా చెప్పుకోవాల్సిన అంశంగా మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. 'ఇక భూకంపమే' అన్న ప్రకటన చేసి వెళ్లిపోయారు. మళ్లీ ఆయన అసెంబ్లీకి రానే లేదు. తెలంగాణ ప్రభుత్వం పలుసార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించినా కేసీఆర్ పట్టించుకోలేదు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదాకు తగిన సంఖ్యలో సీట్లు లభించినా.. ఎన్నికల్లో ఓటమి తర్వాత పదవికి రాజీనామా చేసి అప్పటి ప్రగతి భవన్ నుంచి నేరుగా ఫాంహౌస్ కు వెళ్లిపోయిన కేసీఆర్ చాలాకాలంగా అక్కడే ఉంటున్నారు. ఇటీవల మాత్రమే పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు.

## గోవా సీఎం పవన్ ?

ఎక్స్ లో ట్వీట్ చేశారు. ప్రతిపక్ష హోదా కావాంటే జగన్ పార్టీ జర్మనీ వెళ్లడం ఒక్కటేనంటూ చమత్కరించి ఆ పార్టీని ఉలికిపాటుకు గురిచేశారు పవన్. ఆయన అలా మాట్లాడి కారెక్కారో లేదో.. టీవీ చానళ్లు, సోషల్ మీడియా ఫ్లాట్ ఫాంల్లో సేనాని కామెంట్స్ వైరల్ అయ్యాయి. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయని వైసీపీ వెంటనే రంగంలోకి దిగింది. మా పార్టీని, అధినేతను అంతమాట అంటారా? అంటూ పవన్ పై రివర్స్ అటాక్ స్టార్ట్ చేసింది. ఏపీలో 21 సీట్లు గెలుచుకున్న జనసేనాని పవన్ కూటమిలో రెండో పెద్ద పార్టీ నేతగా డిప్యూటీ సీఎం హోదా అనుభవిస్తున్నారు. అయితే ఆయనకు వచ్చిన సీట్లతో సీఎం అవ్వడం కష్టమని అటాక్ చేస్తున్న వైసీపీ.. పవన్ సీఎం అవ్వాలంటే గోవా వెళ్లాలని సలహా ఇచ్చింది. ఇలా పవన్ పై ప్రతీకారం తీర్చుకున్న వైసీపీ తగ్గేదేలే అంటూ సంకేతాలిచ్చింది. మాటకు మాట అన్నట్లు అంబటి చేసిన ట్వీట్ క్షణాల్లోనే వైరల్ అయింది. అయితే ఈ ఫన్నీ కామెంట్స్ ఏపీ రాజకీయ రంగ స్థలంపై కొత్తగా అనిపిస్తున్నాయి. గతంలో పరుష పదజాలం.. తిట్ల దండకం.. సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుమ సాగే సభలో ఇప్పుడు అలాంటి సీన్స్ కనిపించడం లేదు. ప్రతిపక్షం సభను బహిష్కరించడం వల్ల అధికార పక్షం మాత్రమే అసెంబ్లీలో కనిపిస్తోంది. ఇక సభ వెలుపల అక్కడక్కడా మాటలయుద్ధం కనిపిస్తున్నా, గతంలో ఉన్నంత రేంజ్ లేదని అంటున్నారు. ఇక పరుష వ్యాఖ్యల స్థానంలో ఫన్నీ కామెంట్స్ ఇటీవల ఎక్కువయ్యాయి. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీని పరామర్శించే సమయంలో కూడా వైసీపీ అధినేత జగన్ సీఎం చంద్రబాబు అందంపై కామెంట్లు చేశారు. ఆయన వెళ్లిన సందర్భం ఏదైనా.. ఫన్నీగా కాసేపు మాట్లాడటం రాజకీయంగా ఆసక్తిరేపింది.

## కొణిదల నాగబాబు అనే నేను.. ఇంకెంతో కాలం లేదు

జరిగితే ఒకటి జనసేనకు కేటాయించారు. అదేవిధంగా మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగితే ఒకటి బీజేపీకి కేటాయించారు. ఇక ఐదు ఎమ్మెల్సీలకు తాజాగా ఎన్నిక జరగనుందని జనసేనకు ఒకస్థానం పక్కాగా కేటాయిస్తారంటున్నారు. ఆ ఒక్క ఖాళీ నుంచి నాగబాబుకు తప్పక అవకాశం దక్కనుందని అంటున్నారు. గతంలో రాజ్యసభ స్థానాన్ని ఆశించిన నాగబాబు బీజేపీ రూపంలో చాన్సు కోల్పోయారు. అంతకుముందు లోక్ సభకు పోటీ చేయాలనే ఆలోచనకు కూడా బీజేపీ గండికొట్టింది. ఇక మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానంలో నాగబాబును ఎన్నుకోవాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే ఆ స్థానానికి ఇంకా నోటిఫికేషన్ రానందున గతంలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన ప్రకారం నాగబాబును మంత్రి చేసేందుకు ముందుగా ఎమ్మెల్సీ చేయాలని జనసేన నేతలు కోరుతున్నారు. గతంలో రాజ్యసభ స్థానాన్ని త్యాగం చేసిన నాగబాబును రాష్ట్రం మంత్రివర్గంలోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. గత డిసెంబరులో ఈ ప్రకటన వెలువడినా మంత్రివర్గ విస్తరణ మాత్రం చేయలేదు. దానికి కారణం నాగబాబు ప్రస్తుతం చట్టసభ సభ్యుడు కాకపోవడమే అంటున్నారు. మార్చి 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 11న పరిశీలన, 13న ఉప సంహరణ ఉంటుంది. అయితే ప్రతిపక్షం పోటీ చేసే పరిస్థితి లేకపోవడంతో నామినేషన్ల ఉప సంహరణ రోజే ఎమ్మెల్సీలు ఏకగ్రీవమయ్యారంటూ ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అంటే నెక్ట్స్ వీకే ఎమ్మెల్సీగా నాగబాబు నామినేషన్ దాఖలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఆయన నామినేషన్ వేస్తే ఎమ్మెల్సీగా గెలిచేసినట్లేనంటున్నారు. దీంతో మరో రెండు వారాల్లో ఎమ్మెల్సీ కాబోతున్న నాగబాబు.. మంత్రిగా బాధ్యతలు చేపట్టడమే ఆలస్యం అంటున్నారు.

## క్రమశిక్షణ లేకపోతే శిక్షే!

వెంటనే ఎండీ దినేష్ కుమార్ పైనా బదిలీ వేటు వేసింది. దీంతో ప్రభుత్వం, పార్టీ ఎక్కడైనా క్రమశిక్షణ కట్టుతప్పితే చర్యలు తప్పవనే సంకేతాలు పంపింది కూటమి ప్రభుత్వం.. ఫైబర్ నెట్ వివాదానికి ఏపీ ప్రభుత్వం ముగింపు పలికింది. చైర్మన్, ఎండీ మధ్య విభేదాలు రచ్చకెక్కడంతో ఆ ఇద్దరినీ బాధ్యతల నుంచి తప్పించింది. ముందుగా టీడీపీ సభ్యత్వానికి, చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేశారు. అయితే ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు జరుగుతాయనే చర్చ జరుగుతుండగానే ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. జీవీ రెడ్డి రాజీనామాను తక్షణం ఆమోదించి ఆయనను బాధ్యతల నుంచి రిలీవ్ చేసింది. మరోవైపు సీఎం చంద్రబాబుకు అందిన నివేదిక ప్రకారం ఎండీ దినేష్ కుమార్ ను సైతం బదిలీ చేసింది. ఆయనకు ఎక్కడా పోస్టింగు ఇవ్వకుండా జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈ వివాదం ద్వారా ప్రభుత్వం పరువు తీశారని ఇద్దరిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారు.

## వైసీపీలో 'జగన్ సేన'

వైసీపీ అదినేత ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో గతంలో వలంటీర్లను నమ్ముకుని చేసిన పొరపాట్లను తిరిగి చేయకుండా.. ఇప్పుడు కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీకి అత్యంత విధేయులను తయారు చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు పార్టీకి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు బాగానే ఉన్నారు. కానీ, ఎన్నికల తర్వాత.. ఈ పరిస్థితి మారిపో యింది. ఎక్కడివారు ఎక్కడెక్కడకో వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో పార్టీకి బలమైన పునాదులుగా ఉన్న గ్రామీణ, మహిళా ఓటు బ్యాంకు సహా.. ఎస్సీ, ఎస్టీ ఓటు బ్యాంకు కూడా కుదేలైంది. దీనిని గమనించిన జగన్.. త్వరలోనే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో బలమైన విభాగాలకు ఆయన రూపకల్పన చేస్తున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ విధానాలపై కృషి చేస్తారు.

జనసేనకు పోటీ?

గతంలో జనసేన పార్టీ.. రాష్ట్ర స్థాయిలో అనేక విభాగాలు ఏర్పాటు చేసింది. అయితే..వారు ప్రజల్లోకి నేరుగా వెళ్లకపోయినా.. సామాజిక మాధ్యమాల ద్వారా.. సామాజిక వర్గాల పరంగా పార్టీని ప్రభావితం చేశారు. అయితే.. వీరికి పోటీగా ఇప్పుడు జగన్ సేనను తీసుకురావడం ద్వారా ప్రజల్లో పార్టీకి గత వైభవాన్ని తీసుకురావాలన్నది వైసీపీ వ్యూహంగాఉంది. తొలుత ఈ ప్రయోగాన్ని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ప్రారంభించేందుకు అవకాశం ఉందని.. దీనిపై కొన్నిరోజుల్లోనే క్లారిటీ వస్తుందని విశ్వసనీయ వర్గాలు చెప్పడం గమనార్హం.

## వంశీకి వరుస ఎదురుదెబ్బలు

కస్టడీలో ఉన్న వంశీని పీటీ వారెంటుపై రేపు కోర్టులో హాజరుపర్చాల్సివుంది. ఇదే సమయంలో ఆయనను పది రోజుల కస్టడీకి ఇవ్వాల్సిందిగా పోలీసులు వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. వైసీపీ నేత వల్లభనేని వంశీకి రోజులు కలిసిరావడం లేదు. ఇప్పటికే కిడ్నాప్ కేసులో అరెస్టు అయిన వంశీపై మరో కేసులో అరెస్టు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయనపై పీటీ వారెంటు జారీ చేసి రేపు మూడో అదనపు జిల్లా జడ్జి కోర్టులో హాజరుపరచనున్నారని చెబుతున్నారు. వంశీని అన్నివిధాలుగా ఇరికించేందుకు పోలీసులు పక్కాగా ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు.

## చేపలు పట్టడం నేర్పుతాం

నేర్పించడం ద్వారా.. పేదలను ఉన్నతస్థాయికి తీసుకురావాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఉందని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. పెద్దలు చెప్పినట్టు ఆకలితో ఉన్నవాడికి చేపలు ఇస్తే.. ఆ పూటకు కడుపు నిండుతుందని, కానీ, చేపలు పట్టడం నేర్పిస్తే.. అతని జీవితాంతం ఆకలి తీరుతుందన్న సూత్రాన్ని తాము పాటిస్తున్నామని.. గవర్నర్ పేర్కొన్నారు. "విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదిశగా కృషి చేస్తున్నారు" అని తెలిపారు. 'పీ-4' అనే విప్లవాత్మక విధానం తీసుకురావడం ద్వారా రాష్ట్రంలో ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు-పబ్లిక్‌ను మరింత భాగస్వామ్యం చేస్తున్నట్టు గవర్నర్ పేర్కొన్నారు. తద్వారా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందు కు సాగుతుందని చెప్పారు. పించన్లను రూ.3000 నుంచి రూ.4000లకు పెంచామని తద్వారా పేదలు, పింఛను దారుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలోనూ నైపుణ్యాభి వృద్ధి కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. జనాభా సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారి ఆరోగ్యం, ఆహారం విషయాలను కూడా ప్రభుత్వం కీలకం గా భావిస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. 'డెమోగ్రాఫిక్ పాలసీ' ద్వారా ప్రజల కు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. 'తల్లికి వందనం' కార్యక్రమం అమలు చేయడం ద్వారా.. పేద కుటుంబాలకు చెందిన తల్లులకు సాయం చేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం సంసిద్ధంగానే ఉందన్నారు.

## చార్జీల వసూళ్లు చేస్తే ఉపేక్షించేది లేదు

నుంచి ఫిర్యాదులు ఐవిఆర్ఎస్, వాట్సాప్ క్యూఆర్ కోడ్, ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా వెల్లడించారని ఆమె తెలిపారు. డెలివరీ చార్జీలను రశీదులో ముద్రించిన సొమ్మును మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేశారు. డోర్ డెలివరీ లో అధిక చార్జీలు వసూళ్ల పై క్షేత్రస్థాయి తనిఖీల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాల న్నారు.అదనపు సొమ్ము వసూలు చేస్తే టోల్ ఫ్రీ 1967 కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. దీపం 2 పథకం అమలులో భాగంగా వినియోగదారులకు డెలివరీ బాయ్స్ ఎల్పిజీ సిలిండర్లు డెలివరీ చేసే సమయంలో అదనపు సొమ్ము వసూలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, ఈ నేపథ్యంలో పౌరసర ఫరాల కమిషనర్ వారు గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు డెలివరీ సిబ్బందితో సమావేశం నిర్వ హించి అవకత వకలకు పాల్పడకుండా గట్టి నిఘా వ్యవస్థను అమలు చేయాలని సూ చించడం జరిగిందన్నారు ఆదేశాలు పాటించని పక్షంలో సం బంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్ మరియు పంపి ణీదారుల పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటువంటి గ్యాస్ పంపిణీ ఏజన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు దీపం-2 పథక%శీ% ద్వారా అర్హులైన ప్రతి వినియోగదారునికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుచున్నదని తెలిపారు. ఈ పథకంలో అమలులో భాగంగా ఎల్పిజి డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్ద సిలిందర్ లు సరఫరా చేయు సమయము లో వినియోగదారుల నుండి నిర్ణీత మొత్తం కంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయా నికి ఫిర్యాదులు అందుతు న్నాయని పౌరసరఫరాల కమీషనర్ తెలిపార న్నారు. ఈ విషయమై జిల్లాలోని వివిధ గ్యాస్ పంపిణీదారులు మరియు సంబంధిత గ్యాస్ పంపిణీదారులతో సమావేశం నిర్వహించి విధివిధానాలపై సమీక్షించడం జరిగిందన్నారు ఎట్టి పరిస్థితులలోనూ గ్యాస్ వినియోగదారుల రశీదు లో ముద్రించి ఉన్న ధరను మిం చి, గ్యాస్ వినియో గదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయరాదని స్పష్టం చేశారు. అలాగే, పౌర సర ఫరాల సిబ్బంది మరియు గ్యాస్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వ హించి, గ్యాస్ పంపిణీదా రులు మరియు డెలివరీ బాయ్స్ గ్యాస్ వినియోగ దారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయ కుండా నిరంతరం పర్య వేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసు కొనవల సినదిగా ఆదే శించడం జరిగిందన్నారు. గ్యాస్ ఏజెన్సీలు వారి డెలివరీ సిబ్బంది మార్చి ఒకటో తేదీ నుండి ఎక్కడ ఎటువంటి ఫిర్యా దులు ఉత్పన్నంకాకుండా సమన్వయంతో పనిచే యాలని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే ఎట్టి పరిస్థితుల లోను ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు తూనికలు కొలతల శాఖ కంట్రోలర్ రాజేష్ మాట్లాడుతూ డోర్ డెలివరీ వద్ద సిలిండర్ల తూనికను సీళ్లను పర్య వేక్షించడం జరుగుతుం దని కేవలం 150 గ్రాముల వరకు వ్యత్యాసాలను అనుమతి స్తామని ఆపై వ్యత్యాసాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అను మతించబోమని స్పష్టం చేశారు. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎం బాలసరస్వతి మాట్లా డుతూ అలాగే, గ్యాస్ వినియోగదారులు, వారికి చ్చిన రశీదులో ముద్రించి ఉన్న ధర కంటే అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవ సరంలేదని, ఆ విధ%శీ%గా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినట్ల యితే, వినియోగదారుడు సంబంధిత గ్యాస్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి, మండల తహశీల్దార్ ,పౌర సరఫ రాల ఉప తహశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరా ల అధికారి వారికి ఫిర్యా దు చేయవలసిన దిగాను లేదా టోల్ ఫ్రీ నెం. 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవ చ్చని తెలిపారు. కావున, వినియోగదారులకు ఎల్పిజి సిలిండర్లను ఎటువంటి ఆటంకం లేకుండా పంపిణీ చే యాలని, ఈ పథక%శీ%లో ఎటువంటి అవకతవకలు జరిగినా బాధ్యులైన ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ మరియు డెలివరీ బాయ్స్ పై కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీల ప్రతి నిధులు డెలివరీ సిబ్బంది పాల్గొన్నారు.

### వికసిత్ భారత్ లక్ష్యంగా

# కేంద్ర బడ్జెట్ రూపకల్పన

## మహిళలు, యువత, రైతులు, పెట్టుబడులకు ప్రాధాన్యం

## మేధావుల సమావేశంలో బడ్జెట్ గురించి వివరించిన ఎంపీ పురందేశ్వరి








**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచనల విధానానికి అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. మహిళలు, యువత, రైతులు, పెట్టుబడులు ప్రధాన అంశాలుగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపకల్పన చేసారని విశ్లేషించారు. ఆమె వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత సాధించారన్నారు. నేషనల్ హైవే సర్వీస్ రోడ్ లోని ఎం ఆర్ ఆర్ రెసిడెన్సీ ఫంక్షన్ హాల్ లో బడ్జెట్ పై వివరించేందుకు ఏర్పాటు చేసిన మేధావుల సమావేశంలో ముఖ్య అతిధిగా ఎంపీ పురందేశ్వరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2047నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని అందుకు అనుగుణంగా 50లక్షల 60వేల కోట్ల రూపాయల పైచిలుకు కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ కి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్ ని గౌరవించడమే కాకుండా ఆయన ఆలోచనలకు అనుగుణంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. బడ్జెట్ లో జనాభాలో సగ భాగం ఉన్న మహిళలను చైతన్య వంతులను చేసే విధంగా , ఆర్ధికంగా నిలదొక్కుకునే విధంగా ఎన్నో పథకాలను మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిందని గణాంకాలతో సహా ఎంపీ పురందేశ్వరి వివరించారు. చట్టసభల్లో సైతం మహిళల ప్రాతినిధ్యం పెంచేవిధంగా నిర్ణయం తీసుకున్న ఘనత మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానిదని ఆమె అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మనదేశంలో యువత ఉందని, జనాభాలో 25శాతం 35ఏళ్ల వయసున్న యువత ఉందని, అందుకే మానవ వనరులు మనదేశానికే కాకుండా ప్రపంచానికి సేవలందించే విధంగా యువత కోసం ఎన్నో కార్యక్రమాలను కేంద్రం అమలు చేస్తోందని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. బడ్జెట్ లో కూడా యువతకోసం ఆయా పథకాలకు కేటాయింపులు పెంచారని ఆమె అన్నారు. ఇప్పటికీ దేశంలో 55శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో అన్నదాతల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను అమలు చేయడంతో పాటు డా స్వామినాధన్ సిఫార్సులకు అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధికోసం చర్యలు చేపట్టిన ఘనత మోదీ ప్రభుత్వానిదని ఆమె చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించి తద్వారా ఉపాధి కల్పించడానికి అనువుగా రోడ్లు, రైళ్లు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ వంటి మౌలిక వసతులను సమకూర్చడానికి కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోందని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ఇందుకు బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పించారని ఆమె తెలిపారు. బూర రామచంద్రరావు స్వాగతం పలుకగా ,జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షత వహిస్తూ, కేంద్ర బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందని అన్నారు. దివాన్ చెర్వు ఫ్రూట్ మార్కెట్ దగ్గర ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గమనించి అక్కడ ఫ్లైఓవర్ కోసం ఎంపీ పురందేశ్వరి చొరవ తీసుకుని చేసిన ప్రయత్నానికి దివాన్ చెరువు జంక్షన్ - గామన్ జంక్షన్ - ఫ్రూట్ మార్కెట్ సెంటర్ ను కలిపే ఫ్లైఓవర్ కు అనుమతులను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంజూరు చేసారని హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. ఇందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించండి సమావేశంలో పాల్గొన్న పట్ట భద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ తెలుగుదేశం, బిజెపి ,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తన పేరు ఎదురుగా ఒకటవ నెంబరు అంకె వేసి, గెలిపించాలని కోరారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయని ఆయన అన్నారు. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. టీచర్లకు మంచి జీతాలు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ దని, క్రమం తప్పకుండ డీఎస్సీ ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదని ఆయన అన్నారు. ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ సమస్యల పట్ల అవగాహన, చొరవ గల పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు రాకపోవడం వలన ఉద్యోగాలు లేక యువత వేరే ప్రాంతాలకు తరలిపోయారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక డబుల్ ఇంజన్ సర్కార్ వలన ఎన్నో కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆమె అన్నారు. ఇవి ఇంకా కొనసాగాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థులను కూడా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జట్టుగా ఏర్పడి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం కోసం ఇప్పటికీ ప్రచారం పూర్తిచేశామని, పోలింగ్ నాడు కూడా రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తామని చెప్పారు. ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, సాయి హాస్పిటల్ అధినేత డా కె విజయకుమార్, క్రెడాయ్ ప్రతినిధులు బుడ్డిగ శ్రీనివాస్, ఛాంబర్ పూర్వాధ్యక్షుడు లక్మినారాయణ జవ్వార్ తదితరులతో పాటు పార్టీ నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, కంటిపూడి సర్వారాయుడు, బొమ్ముల దత్తు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, నీరుకొండ వీరన్న చౌదరి, ఎపి ఆర్ చౌదరి, అడబాల రామకృష్ణ, యెనుముల రంగబాబు, డా కె అనురాధ, కొత్తపల్లి గీత, నర్శిపల్లి హారిక, వీరా వీరాంజనేయులు, హీరాచంద్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

### అన్నవరం సత్యదేవుని దర్శనంలో భక్తులకు

# ఆధ్యాత్మిక భావనకు అధిక ప్రాధాన్యత

## సామాన్య భక్తులకు సౌకర్యాలు కల్పనకు చర్యలు : జిల్లా కలెక్టర్ షణ్మోహన్





**కాకినాడ జిల్లా విశ్వం వాయిస్ న్యూస్ :** సత్యదేవుని దర్శనంలో భక్తులకు ఆధ్యాత్మిక భావన పొందేల చేయడంతో పాటు సామాన్య భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శంఖవరం మండలం అన్నవరం సత్యనారాయణ స్వామిని ఆలయాన్ని దర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వి. సుబ్బారావు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధాన ఆలయం, యంత్రాలయంలోని స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో భాగంగా అన్నవరం దేవస్థానం చివరి స్థానంలో ఉండడంతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ దేవస్థానంలోని వివిధ భాగాలను చైర్మన్ ఐవీ. రోహిత్, ఈవో వి. సుబ్బారావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఉచిత దర్శనం కోసం భక్తులు వేచి ఉన్న ప్రదేశం, ప్రసాదం పంపిణీ, వ్రతాలు ఆచరించే ప్రదేశం, భూతాది ప్రసాదం తయారీ, అన్నదానం వద్ద క్యూలైన్, వంటశాల, ఉచిత వసతి హాలు, పురుషుల మరుగుదొడ్లు, సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం, ఓల్డ్ సెంటినరీ కాటేజీ, న్యూ సెంటినరీ కాటేజీ తదితరాలను పరిశీలించి, జరుగుతున్న కార్యకలాపాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం వద్ద రూముల బుకింగ్ స్టేటస్ వివరాలు ఆరా తీశారు. వాస్తవ వివరాలకు రిపోర్టులోని వివరాలకు వ్యత్యాసం ఉండడంతో సిబ్బందిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్శనానికి ఎంత సమయం పట్టింది, దర్శనం బాగా జరిగిందా..క్యూలైన్ ఉందా, మరుగుదొడ్లు వినియోగించారా..ఎలా ఉన్నాయి, తాగునీరు, పారిశుధ్యం బాగుందా, రూములు ఎలా బుక్ చేసుకున్నారు, ప్రసాదం, భోజనం నాణ్యత, రుచి, శుభ్రత ఎలా ఉంది, వ్రతాలు ఆచరించడానికి, రూములు బుక్ చేసుకోవడానికి ఎవరికైనా అదనంగా డబ్బులు చెల్లిస్తున్నారా వంటి వివరాలను ఆయా ప్రదేశాల్లో ఉన్న భక్తులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరుగుదొడ్లు కొన్నిచోట్ల సరిగా లేవని, ప్రసాదం పంపిణీ దగ్గర సిబ్బంది సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదని, డార్మెంటరీలు బాగున్నా సామాన్యులకు అవసరమైన తక్కువ ధరకు చెందిన రూములు ఎప్పుడు అడిగినా ఖాళీ లేవంటున్నారని, సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం వద్ద ఆన్ లైన్ పేమెంట్ చేసేందుకు అవకాశం లేదని, అన్నదానం చేసే పదార్థాలు బానే ఉన్నా ఎక్కువ సమయం క్యూ లైన్ లో వేచి ఉండవలసి వస్తుందని తదితర విషయాలను ఈ సందర్భంగా భక్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ంఅనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రత్నగిరి ప్రకాశ్ సదన్ సత్రంలోని ట్రస్ట్ బోర్డు సమావేశ హాలులో వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాల్లో అన్నవరంలోని వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. స్వామివారి దర్శనం నిమిత్తం దేవాలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక భావన కలిగేలా మెరుగైన వసతులు అందించేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు స్పష్టం చేశారు. ప్రాముఖ్యంగా దేవస్థానానిక సంబంధించిన నేమ్ బోర్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రసాదం కౌంటర్ల వద్ద కూడా సిబ్బంది తప్పనిసరిగా మాస్కు, గ్లౌజులు ధరించి విక్రయాలు చేయాలన్నారు. కొన్నిచోట్ల మరుగుదొడ్లు శు భ్రంగా లేవని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దేవస్థానంలోని 15 ప్రాంతాల్లోని మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే ప్రతిరోజు సాయంత్రం ఫోటోలు పంపించాలని అధికారులను ఆదేశించారు. దేవస్థానం పరిధిలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలన్నారు. బాలింతలు చిన్నారులకు పాలు పట్టించే ప్రదేశం వద్ద ప్రత్యేకంగా ఒక మహిళా సిబ్బందిని నియమించాలన్నారు. ప్రసాదం స్కీం కింద నూతన భవనాలు అందుబాటులో వచ్చేంతవరకు అన్నదానం కార్యక్రమం వద్ద క్యూలైన్లలో రద్ధిని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తాగునీరు నమూనాలు సేకరించి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించారన్నారు. సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడకుండా రూములు బుకింగ్ చేసుకునేందుకు వీలుగా నెట్ సదుపాయం కల్పించాలన్నారు. సామాన్య భక్తులకు కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇకనుంచి ప్రతి నెల దేవస్థాన కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని దేవస్థానానికి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పన, తాగునీరు, మరుగుదొడ్లు, రవాణా, దర్శనం, అన్న ప్రసాదాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి మరింత మెరుగుపరచవలసిన అవసరం ఉందన్నారు. ఆలయ దర్శనానికి వచ్చిన వివిధ ప్రాంతాల భక్తులు దేవస్థానంలో పొందిన సేవలపై ఆయా ప్రదేశాల్లో ఉన్న క్యూఆర్ కోడ్లను స్కాన్ చేసి తమ అభిప్రాయాలను వెల్లడించేలా అధికారులు భక్తులకు అవగాహన కల్పించాలన్నారు. దేవస్థానంలోని వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో దేవస్థానం మెరుగైన స్థానం సాధించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. సమావేశంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామ కృష్ణ, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. శ్రీనివాసరావు, శంఖవరం ఎంపీడీవో ఎస్ఎస్.శర్మ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ కె శ్రీదేవి, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, దేవస్థానం ఏఈలు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఈఈ తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ యోజన నిధులను

# సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పీఎం ఆదర్శ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతిపాదిత పనులు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో మార్చి 31లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నుంచి ఏలూరు ,కాకినాడ జెడ్పీ సి ఈ వోల తో పీఎం ఆదర్శ యోజన పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి, పిఎం ఆదర్శ యోజన కింద షెడ్యూల్ కులాల నివాసిత గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ రాజ్,రూరల్ వాటర్ సప్లై సంస్థ ఆధ్వర్యంలో ప్రతిపాదిత పనులు మార్చి 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లా లకు చెందిన నిధులను విడుదల చెయ్యడం జరిగిందన్నారు. సుమారు రూ. 5 కోట్ల నిధులు తో 100 పనులు పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. సిసి రోడ్లు, డ్రెయిన్స్ ,ఎస్ డబ్ల్యూ పీసీ షేడ్స్ , పైపు లైన్లు, సాలిడ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేశామని, వాటికి సంబంధించిన డ్రెయిన్స్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. మార్చి 31 లోగా నిధులను ఖర్చు చేయాలని,వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రాజమండ్రి డివిజన్ రాజానగరం, సీతానగరం,కోరుకొండ,కొవ్వూరు డివిజన్లో దేవరపల్లి,గోపాలపురం, నల్లజర్ల,తాళ్లపూడి,కొవ్వూరు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు చెందిన వాటిపై మండలాలు వారీగా సమీక్షించారు. ఈ జూమ్ సమావేశంలో జెడ్పీ సీఈవో లు సుబ్బారావు (ఏలూరు) లక్ష్మణ కుమార్ (కాకినాడ), డిడి సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్మెస్ శోభారాణి, ఆర్డబ్ల్యు ఎస్ ఎస్ ఈ బివి గిరి,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## రంజాన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అందచేత

## దేన్నైనా క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలి






**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, దేన్నైనా క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహ్మద్ అబ్దుల్లా సహకారంతో స్థానిక జాంపేటలోని పోలీసు గ్రౌండ్‌లో ఈ నెల 7వ తేదీన ప్రారంభమైన రంజాన్ కప్ -2025 టోర్నమెంట్ సీజన్ -3 నేటితో ముగిసింది. టోర్నమెంట్ ముగింపు వేడు కలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై విన్నర్స్‌గా నిలిచిన కొంతమూరు లెవెన్స్‌కు, రన్నర్‌గా నిలిచిన కొంతమూరు సూపర్స్‌కు ట్రోఫీలను అందచేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ టోర్నమెంట్, బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్ తదితర అంశాల్లోని వారికి మహ్మద్ అబ్దుల్లా ట్రోఫీలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అబ్దుల్లాను అభినందించారు. ఇటువంటి టోర్నమెంట్ల ద్వారా యువతలో శారీరక, మానసిక ధారుడ్యం రావడంతో పాటు కొత్త ఉత్సాహం వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. సీఎస్ఆర్ నిధులతో నగరంలోని ముస్లింల బరియల్ గ్రౌండ్‌ను శుభ్రం చేయిస్తామన్నారు. వక్ఫ్ బోర్డుకు త్వరలోనే కమిటీలు వేస్తామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తామన్నారు. నగరంలోని మసీదులు, షాదీ ఖానాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఆల్ సమీ గ్రూఫ్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రతీ ఏటా యువతను ఉత్సాహ పరిచేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం తాము ఆనవాయితీగా పెట్టుకున్నా మన్నారు. తమకు ఎంతో పవిత్రమైన రంజాన్‌లో అందరూ సంతోషంగా ఉండాలన్నదే తమ భావమని, అందు కోసం తమకు సాధ్యమైన కార్యక్రమాలను చేస్తుంటామన్నారు. ఉన్నదాంట్లో పేదలకు సేవ చేయాలన్నదే అల్లాహ్ తమకు చూపించిన మార్గమని, రంజాన్ మాసం, రంజాన్ పండుగ పరమార్థం కూడా అందేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిపై దాడి

## ఐదుగురు నిందితుల అరెస్ట్



**కాకినాడక్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలిపై దాడి ఘటనలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని కాకినాడ ఎస్డీపివో, ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఒకటవ పట్టణ సిఐ ఎమ్.నాగదుర్గారావు వెల్లడించారు. స్థానిక జగన్నాథపురం యానాం రోడ్డులో ఒంటరిగా నివసిస్తున్న చాగంటి శుక్రవారపు మహాలక్ష్మిపై ఈనెల 14వ తేదీన ఆమె కోడలు,జగిత్యాల జిల్లా కంట్లకుంట గ్రామానికి చెందిన చాగంటి రజిత(35), మరోముగ్గురు నిందితుల సాయంతో వృద్ధురాలి కాళ్ల చేతులు కట్టి నోటిలో గుడ్డలు కుక్కి దాడి చేసి పెట్టెలోని బంగారు ఉంగరం, చేతి గాజు ఒకటి, రూ 60,000/- నగదు చోరీ చేశారని బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి నిందితులు చాగంటి రజిత, ధారా రఘు(19), తోన్దర్తి లత (40), తాటి వెంకటేష్ (35), స్థానిక పనిమనిషి రామలక్ష్మి (45)లను అరెస్ట్ చేసి వారి వద్దనుండి రూ.30,000/-నగదు,బంగారు గాజు (6.5గ్రాములు), ఉంగరం (2.70గ్రాములు), మారుతీ స్విఫ్ట్ కారు,5సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్న సీసీఎస్ సిఐ కృష్ణ, ఎస్సై వినయ్ ప్రతాప్, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు.

### పేరా బత్తుల రాజశేఖరం

# విజయానికి అందరూ కృషి చేయాలి

## ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు




**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** తాళ్లరేవు మండల ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర%శీ% కు అండగా నిలిచి, పట్టభద్రులంతా రాజశేఖర%శీ% గెలుపుకు కృషి చేయాలని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. పేరా బత్తుల రాజశేఖర%శీ% ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ స్థితిగతులను రాష్ట్రంలోని మేధావులంతా అర్థం చేసుకుని అభివృద్ధి వైపు రాష్ట్రం అడుగులు వేసే దిశగా నిర్ణయం తీసుకోవాలని, తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కట్టా త్రిమూర్తులు, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, మందాల గంగ సూర్యనారాయణ, తాళ్లరేవు మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అంగవైకల్యం గల పిల్లలు ఉన్నారా అని ఇంటింటా సర్వే చేసిన అంగనవాడి వర్కర్స్,ఆశా వర్కర్స్ టీం

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కోర్ట్ ఆదేశాల మేరకు ముమ్మిడివరం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మిడివరం మరియు కాట్రేనికోన గ్రామాలలో ఒకటి నుండి 18 సంవత్సరముల వయసులోపు అంగవైకల్యం గల పిల్లలు ఎవరైనా ఉన్నారా అని ఇంటింట సర్వే నిర్వహించారు ఏఎన్ఎంలు, అంగనవాడి వర్కర్స్, ఆశా వర్కర్స్ టీం గా ఏర్పడి సోమవారం నాడు ఇంటి ఇంటి సర్వే నిర్వహించినారు. సదరం సర్టిఫికెట్ లేని వారిని గుర్తించి సదరం క్యాంపుకు వెళ్లాలని సూచించారు. గ్రామంలో బాల్య వివాహాలు చేయరాదని ఇంటింటి సర్వే లో ప్రజలందరికీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం, కాట్రేనికోన ఏఎన్ఎంలు అంగన్వాడి వర్కర్స్ ఆశా వర్కర్లు పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# గుడ్ టచ్ బేడ్ టచ్ అంశంపై బాలికలకు అవగాహన సదస్సు

**రాయవరం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమేశ్వరం జడ్పీ హైస్కూల్ నందు మహిళ సంరక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి బాలికలకు ఈవ్ టీజింగ్,సైబర్ క్రైమ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మొదలగు అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.స్కూల్ నందు ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెలో ఏమైనా సమస్యలు ఉంటే లెటర్ రాసి వేయవలెను అని, ఫిర్యాదు రాసిన వారి పేరు రాయనవసరం లేదని, వారి వివరాలు గోప్యంగా ఉంచి వారి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది.అత్యవసర సమయాల్లో 112,1098 టోల్ ఫ్రీ నెంబర్స్ కి,సైబర్ క్రైమ్ జరిగితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి మరియు రాయవరం ఎస్సై ఫోన్ నెంబర్ 9440 904 843కి కాల్ చేయవలసిందిగా తెలియజేయడమైనది.



### ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

## బిజెపి మండల అధ్యక్షుడు.యు వెంకటేశ్వరరావు





**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకురుమిల్లి శ్రీనివాసరావు,జిల్లా కన్వీనర్ ఇల్ల సత్యనారాయణ, బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి ఆత్రేయపురం మండలంలో అధిక మెజార్టీ సాధించేలా కృషి చేయాలని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు తాడాల సుబ్రమణ్యం (పండు), యజ్జవరపు అప్పారావు, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు గూడవెల్లి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు వానపల్లి శేషగిరిరావు,పిటక సత్యనారాయణ,మద్దూరి నిర్మల్ కుమార్,పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పి.రోహిణి,ఎస్ శశివదనలను సన్మానించిన

# పచ్చిమాల శ్రీనివాసరావు దంపతులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలంవన్నెచింతలపూడి( సమనస )జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన మల్టీపర్పస్ సైక్లింగ్ మిల్లర్ ప్రాజెక్టు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన పి. రోహిణి,ఎస్ శశివదన లను వైస్సార్సీపీ సీనియర్ నాయకులు పచ్చిమాల శ్రీనివాసరావు, ఎన్. ఎస్ టీచర్ విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. గతంలో శ్రీనివాసరావు భార్య విజయలక్ష్మి ఎన్. ఎస్ టీచర్ గా వన్నె వన్నె చింతలపూడి స్కూల్‌లో పని చేశారు ఈసందర్భంగా ఈదంపతులు విద్యార్థుల నైపుణ్యాన్నికొనియాడారు.భవిష్యత్తులో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సాంకేతిక విద్యను పెంపొందించుకుంటూ మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఇటువంటి ప్రాజెక్టులు ఎన్నో తయారుచేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని మీ తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.అదేవిధంగా గైడ్ చేసిన ప్రధానోపాధ్యాయులు నాగ సత్యనారాయణ, ప్రాజెక్ట్ టీచర్ ప్రకాష్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులు పి. రోహిణి,ఎస్ శశివదన, మరియు గైడ్ ఉపాధ్యాయులను సన్మానించి విద్యార్థులకు జ్ఞాపకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వ హణ పట్ల పూర్తి అవగాహనను కల్పించుకోవాలి

## స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కె మాధవి



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వ హణ పట్ల పూర్తి అవగా హనను కల్పించుకొని పోలింగ్ ప్రక్రియను సజావుగా పారదర్శకంగా నిర్వహించి విజయవం తం చేయాలని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కె మాధవి తెలి ారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు రెండవ దశ శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనింగ్ మరియు మండపేట తహసిల్దార్ తేజేశ్వరరావు ద్వారా అమలాపురం డివిజన్ పోలింగ్ సిబ్బందికి పూర్తి అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాధవి మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది శిక్షణను సీరియస్గా తీసుకోవాలన్నారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు.ఎన్నికల ప్రక్రియ మీద సిబ్బందికి పరిపూర్ణ అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు శిక్షణ సమ యంలో ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నా రు ఎన్నికల సమయంలో అప్రమత్తంగా, బాధ్యతగా వ్యవహరించా లన్నారు. ఎన్నికల సమ యంలో పోలింగ్ సిబ్బంది శిక్షణ చాలా కీలకమన్నారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, న్యాయంగా, పారదర్శకంగా నిర్వహిం చడానికి పోలింగ్ సిబ్బం దికి సరైన శిక్షణ ఎంతైనా అవసరమన్నారు. ఎన్ని కల ప్రక్రియపై పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నియమాలు, నిబంధనలు, ప్రక్రియల గురించి పూర్తి అవగాహన ఉం డాలన్నారు ఎన్నికల పోలింగ్ సమ యంలో తలెత్తే వివిధ సమస్య లను ఎలా పరిష్క రించాలో శిక్షణలో నేర్పించడం జరిగిందన్నారు. అదేవి ధంగా పోలింగ్ సమయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని ఎలా నిర్వహిం చాలో అవగాహన కల్పిం చడం జరిగిందన్నారు ఈసీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సులను, మెటీరియల్ ను పీఓ, ఏపీఓ లు బ్యాలెట్ , పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, పోలింగ్, సెక్టార్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించా లన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగే విధంగా జాగరూకతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. ఈ కార్యక్ర మంలో పిఓ లు ఏపీవోలు ఇతర పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న

# మన కూటమి అభ్యర్థిని గెలిపించండి



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** గోగివారి పేట మరియు రామకృష్ణ నగర్ లో బండారు సత్యానంద రావు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న మన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయవలసిందిగా ఓటర్ల వద్దకు వెళ్లి అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యన్ డి ఎ కూటమి నాయకులు సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు బిజెపి నాయకులు పాలూరి సత్యానందం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యనారాయణ వాసంశెట్టి సత్యనారాయణ ఎక్స్ ఎం పి టి సి బూసి విష్ణు బూసి వెంకట రామన్ ముద్రగడ ఫణి నక్క విజయ్ కముజు శ్రీను మామిడి శెట్టి వెంకటేష్ ములపర్తి యువరాజు కుదుపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### గొల్లవిల్లి లో ఫిబ్రవరి 26 నుండి మార్చ్ 1 వరకు

# వాలీబాల్ పోటీలు

## వివిధ రాష్ట్రాల నుండి పాల్గొననున్న క్రీడాకారులు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఉప్పలగుప్తం మండలం, గొల్లవిల్లిలో అరిగెల శ్రీరంగయ్య వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా మెన్స్ డే అండ్ నైట్ వాలీబాల్ పోటీలు జరుగుతాయని రాష్ట్ర కార్య నిర్వాక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం సోమవారం జరిగింది. ఈ వాలీబాల్ పోటీలలో పలు రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొనను న్నారని ఆయన తెలిపారు. అలాగే ఉప్పలగుప్తం మాజీ జెడ్పిటిసి, టోర్నమెంట్ కమిటీ అధ్యక్షులు దేశంశెట్టి వెంకట లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ గొల్లవిల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 26వ తేదీ నుండి మార్చ్ 1వ తేదీ వరకు వాలీబాల్ పోటీలు జరుగుతాయని, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, ప్రముఖులు పాల్గొంటారని తెలియజేశారు.ఈ సమావేశంలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, వేగిరాజు వెంకటరాజు, అరిగెల నానాజీ, మద్దింశెట్టి సురేష్, చిక్కం కాసు,ఆకుల సూర్య నారాయణ మూర్తి,గుత్తాల సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ఉమా నాగలింగేశ్వర ఆలయానికి

# వంటెద్దు బాబీ విరాళం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం నల్ల వంతెన సమీపంలోని ఎన్టీఆర్ మార్గ్‌లో వెలసిన శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయానికి పెయింటింగ్ నిమిత్తం అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి రూ.10116/-విరాళంగా అందజేశారు. ఆదివారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పచ్చిగొల్ల సతీష్, చవటపల్లి రాంబాబు, పురోహితులు కొత్తలంక బ్రహ్మానంద సందీప్ ల సమక్షంలో.ఆలయ పెయింటింగ్ కొరకు ఈ మొత్తాన్ని బాబీ అందజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడిపూడి శ్రీనివాస్ ముల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డ్రగ్ ట్రేడ్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా మోకా వెంకట సుబ్బారావు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం శ్రీ సాయి నాథ్ మెడికల్ %౮% జనరల్ ఏజెన్సీస్ అధినేత , భారతీయ జనతా పార్టీ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి ది ఛాంబర్ ఆఫ్ అమలాపురం ఉపాధ్యక్షులు మోకా వెంకట సుబ్బారావు ను నియమించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డ్రగ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు నియమించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు మెడికల్ డిస్ట్రిబ్యూటర్ మరియు మెడికల్ వ్యాపారస్తులు ఆయనకి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

### అంబేద్కర్ కోనసీమ జిల్లా , అమలాపురం ఏపీఎస్ఆర్టీసీ

# డిపోలో డ్రైవర్ సస్పెన్షన్ ఆందోళనకు దారితీసింది



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఫిబ్రవరి10వ తేదీన అమలాపురం డిపో నుండి విజయవాడకు వెళుతుండగా హనుమాన్ జంక్షన్ వద్ద అధికారుల తనిఖీల్లో డ్రైవర్ బి ఎస్ నారాయణ పై వేటు పడింది. ఫైర్ కలెక్టర్ టికెట్ నాట్ గివెన్ రూల్ ప్రకారం వేటు వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే వాస్తవానికి టికెట్ ధర కంటే పది రెట్లు వసూలుచేసి శిక్షించే అవకాశమున్న అధికారులు అన్యాయంగా సస్పెండ్ చేశారండి డ్రైవర్, నేషనల్ మద్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆరోపిస్తున్నారు. తాడేపల్లిగూడెంలో ఒక మహిళ బస్సు ఎక్కి టికెట్ తీసుకోకపోవడం, దాని గమనించని డ్రైవర్ విజయవాడకు బస్సులో తీసుకుని పోతుండగా , హనుమాన్ జంక్షన్ వద్ద తనిఖీలు జరిగాయి. బాధిత డ్రైవర్ తనకు అన్యాయం జరిగిందని అమలాపురం ఆర్టీసీ డిపో ముందు టెంట్ వేసుకుని రిలే నిరాహార దీక్షకు దిగారు.

### మీ మొదటి ప్రాధాన్యత ఓటు నెంబర్ 10పై వేసి

# అధిక మెజారిటీతో గెలిపించండి

## కొల్లు గౌతమ్ బాబు



**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నా పేరు గౌతమ్ బాబు కొల్లు, సీరియల్ నెంబర్ 10 మాకు గవర్మెంట్ ఇచ్చింది. పదిరోజులు తిరగాల్సింది 6 జిల్లాలు 131 మండలాలు 38 నియోజకవర్గాలు దగ్గర దగ్గర 3500 గ్రామాలు మరియు కలవాల్సింది. 314000 ఓటర్లు కోట్లు ఉన్నవాడు కూడా 10 రోజులలో అందరిని కలవాలంటే కష్టం.పెద్ద పార్టీలకి వాళ్ళ కార్యకర్తలు పనిచేస్తారు కాబట్టి ఒక్కరోజులో తిరిగేస్తారు, మిమ్మల్ని అందరిని కలవలేకపోయినందుకు చింతిస్తున్నాను, గెలిచినా తరువాత కచ్చితంగా మిమ్మల్ని కలవలేని రోజున నా రాజీనామా మీ చేతిలో పెడతాను.ఇక్కడ మీరు గమనించాల్సినది ఏమిటి అంటే ఒక పేదవాడు మరియు సామాన్యుడు అనేవాడు ఎలక్షన్ లో నిలబడటానికి అనర్హుడు అనేవిధం గ ఈ వ్యవస్థల పనితీరు ఉంది.దయచేసి అటువంటి వ్యవస్థను మార్చడానికి రాజ్యాంగం మనకు ఓటు హక్కును కల్పించింది.ఆ మీ అమూల్యమైన ఓటును సీరియల్ నెంబర్ 10 ఎదురుగా ఉన్నగదిలో 1 అని అంకె వేసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపిస్తారు అని కోరి ప్రార్థిస్తున్నా ఒకవేళ మీరు మీ 1 వ ఓటును మీ ప్రియమైనవారికి వేసుకున్న రెండవ నెంబర్ 10 వ నెంబర్ గల సీరియల్ లో ఎదట ఉన్న గదిలో వేస్తారని ఆశిస్తున్నాను. సామాన్యుడు సౌమ్యుడు గౌతమ్ బాబు కొల్లు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి.


# సామాజిక వేత్త బాబ్జికి పరమట శ్యామ్ కుమార్ నివాళులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త, ఉద్యమకారులు, అంబేద్కర్ ఫేలోషిప్,ఆంధ్ర శ్రీ, అవార్డుల గ్రహీత అంబేద్కర్ వాది పచ్చిమాల బాబ్జి మృతి తీరని లోటని సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ అన్నారు. సోమవారం వన్నె చింతలపూడిలోనిబాబ్జి కుటుంబాన్ని శ్యామ్ కుమార్ పరామర్శించారు. బాబ్జిచిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. బాబ్జి కుటుంబ సభ్యులకు శ్యామ్ కుమార్ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. బాబ్జి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పరమట భీమమహేష్, పరమట మురళికృష్ణ, జాన్, నాగరాజు శివకుమార్, వెంకటేష్,బళ్ళ రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 28 మందికి ఐటీ కంపెనీలో ఉద్యోగాలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** నియామక పత్రాలు అందించిన ఫౌండేషన్ చైర్మన్, ఐటీ సంస్థ ప్రతినిధులు. రామచంద్రపురం, ఫిబ్రవరి 24: రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 28 మంది నిరుద్యోగులకు సోమవారం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంగారు, జైష్ణ టెక్నాలజీస్ (జైష్ణ టెక్నాలజీస్ ) కంపెనీ ప్రతినిధుల సమక్షంలో నియామక పత్రాలు అందించారు. స్థానిక వి ఎస్ ఎం కళాశాలలో ఈనెల 13న ప్రముఖ ఐటీ కంపెనీలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఐటీ కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికైన 28



మందిని తొలి ప్రాధాన్యతలో ఎంపిక చేసినట్టు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జైష్ణ మేనేజింగ్ డైరెక్టర్ సుంకర ఉషారాణి , సీఈవో పుప్పల రామకృష్ణ తెలిపారు. అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. త్వరలో మరిన్ని కంపెనీల్లో నియామక పత్రాలు అందించనున్నట్టు ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదువుకొని, ఉద్యోగ అవకాశాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగులకు ప్రముఖ ఐటీ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా క్రమాలు విస్తృతం చేస్తామని వెల్లడించారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమకు ఐటీ సంస్థలో ఉద్యోగాలు పొందే అవకాశం కల్పించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం , ఐటీ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఉషారాణి, సీఈఓ రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాళ్ళరేవు లయన్స్ క్లబ్ 7 నెలల్లో
# 800 సేవా కార్యక్రమాలు




**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** తాళ్లరేవులో లయన్స్ క్లబ్ రీజినల్ సమావేశం స్థానిక సూర్య భాస్కర కళ్యాణ మండపంలో జరిగింది. ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రతి లయన్స్ క్లబ్ సభ్యుడు సేవాస్ఫూర్తితో ముందుకు కొనసాగాలని పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ రమేష్ రాజు మాట్లాడుతూ అన్నారు. లయన్స్ క్లబ్ సేవలు ప్రారంభించి ఏడు నెలల కాలంలో 800 సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు రీజియన్ ఛైర్ పర్సన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గంగవరం, కనకాలపేట, యానం లో నూతన క్లబ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. లయన్స్ క్లబ్ మూల నిధికి రూ 7 డాలర్లు సమకూర్చాలని, విజయవాడ వరద బాధితులకు ఏడు లక్షలు వసూలు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 22, 23 తేదీల్లో తాళ్లరేవు కాపుల పాలెం క్లబ్ ల ద్వారా నిర్వహించే జిల్లా కాన్ఫరెన్స్ కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చెల్లి అశోక్, సామాజిక కార్యకర్త ధూళిపూడి వెంకటరమణ(బాబి ), బాదం బాలకృష్ణ, వినోద్ ,శర్మ, దాసరి తిరుమలరావు, లింగమల్లు కృష్ణమూర్తి, అనిల్ కుమార్ , విశ్వేశ్వరరావు,తాళ్లరేవు లయన్స్ క్లబ్ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా జరుపుకున్న నారాయణ పాఠశాల
# మూడవ వార్షికోత్సవ వేడుకలు




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్.:** కాకినాడ రాజా ట్యాంక్ వద్ద గల కళాక్షేత్రం నందు ఉన్న నారాయణస్కూల్ 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్కూల్ ప్రిన్సిపాల్ రవికిశోర్ అద్యక్షత వహించగా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు వాడ్రేవు రవి, బాదం సుందరరావు లు విశిష్ట అతిథులుగా, నారాయణ స్కూల్స్ ఎ జి ఎం రాఘవేంద్ర రావు గౌరవం అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు వాడ్రేవు రవి,బాదం సుందరరావు లు విద్యార్థి దశ నుండి ఉన్నత విలువలు పెంపొందించుకుని కష్టపడి ,పట్టుదలతో చదివినట్లైతే భవిష్యత్ లో ఉత్తమ పౌరులుగా గొప్ప స్థాయిలో స్థిరపడతారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీల్లోను, పరిక్ష ల్లోను అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అతిథులు రవి, సురేంద్ర రావు, రాఘవేంద్ర రావు లు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ మూర్తి,రామతులసి, ప్రియా,హెచ్ ఆర్ సుభద్రా,వెంకట్,అకడమిక్ డీన్ సునీల్,వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ ఇందిరా,స్కూల్ ఉపాధ్యాయులు ,సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 26 న రామలింగేశ్వర ఉత్సవ మండపం ప్రారంభోత్సవం



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో వేంచేసియున్న హరిహర క్షేత్రం శ్రీశ్రీశ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ఉత్సవ మండపం ప్రారంభోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించ నున్నారు. ఆలయ ఉత్సవ మండపంను మహాశివరాత్రి పర్వదినాన బుధవారం ఉదయం 10.45 గంటలకు ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ ప్రారంభించ నున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా జనసేన అధ్యక్షులు, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ తుమ్మల బాబు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సమన్వయకర్త సింగిలిదేవి సత్తిరాజు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, శంఖవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు(బుజ్జి), నియోజకవర్గ, మండల స్థాయి తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, నెల్లిపూడి గ్రామ ప్రజలు, శంఖవరం మండలం ప్రజలు పాల్గొంటారు.

# 'సిప్' ఎప్పుడు ప్రారంభించాలి?



మ్యూచువల్ ఫండ్ సంస్థలు.. ఇన్వెస్టర్లకు ఎలాంటి భారం లేకుండా క్రమపద్ధతిలో పెట్టుబడి పెట్టడానికి అందుబాటులో ఉంచిన సాధనం సిప్ (సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్). ఈ సిప్ పెట్టుబడులు ఎప్పుడు ప్రారంభిస్తే మంచిదనేది చాలా మంది అడిగే ప్రశ్న. అసలు సిప్ అంటే ఏమిటి, ఇది ఇతర పొదుపు పథకాల కన్నా ఏ విధంగా మెరుగైనది అనే విషయాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం (తిరుపతి) కృష్ణబాలాజీ వివరిస్తున్నారు. సిప్‌లపై అవగాహన ఉంటే పెట్టుబడి పెట్టడం అంత కష్టమేమీ కాదు. సిప్‌నే "క్రమశిక్షణతో కూడిన పొదుపు ప్రణాళిక" అంటారు. నెలవారీగా మిగిలే సొమ్ము నుంచి క్రమం తప్పకుండా పెట్టుబడులు పెట్టే వీలు కల్పించడమే సిప్ ప్రధాన సూత్రం. ఈక్విటీ మార్కెట్ లేదా డెట్ మార్కెట్లో ఏ షేర్లు, బాండ్లు మంచివన్న అవగాహన సాధారణ ఇన్వెస్టర్‌కు ఉండదు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన
# క్షత్రియ పరిషత్ ఫెడరేషన్




**కరప, విశ్వంవాయిస్ న్యూస్ :** శ్రీ ముత్యాల సుబ్బన్న మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ కే వై ఎఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల 2025లో వ్రాయు చున్న విద్యార్థులకు రూ.20వేలురూపాయలు విలువ చేసే పరీక్ష అట్టలు, జామెంట్రీ బాక్సు , పెన్నులను 61 మంది విద్యార్థులకు కరప మండల విద్యాధికారి-2 పి. సత్యనారాయణ వారి ప్రోత్సాహంతో కత్రియా యూత్ ఫెడరేషన్ కేవైఎఫ్ హైదరాబాద్ వారు స్పందించి ఈ కిట్స్ ని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి శివగిరి, ఎస్ఎంసి చైర్మన్ దారా వీరబాబు, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు, 10వ తరగతి విద్యార్థులకు రాబోవు పబ్లిక్ పరీక్షల గురించి అవగాహన కల్పించారు.ఉత్తమమైన ఫలితాలు సాధించుటకు ఉపాధ్యాయులతో పాటు,తల్లిదండ్రులు కూడా కృషి చేయాలనితెలియజేశారు.

## పేరాబత్తుల గెలుపు
# గోదావరి జిల్లాల అభివృద్ధికి మలుపు
## కాకినాడ రూరల్ నియోజవర్గ కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం అరట్లకట్ట గ్రామంలో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మద్దతుగా కుడుపూడి సత్తిబాబు, మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గం కోకో కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి 1వ బ్యాలెట్ పైన అమూల్య మైన ఓటును వేసి అఖండ మెజారిటీ తో గెలిపిం చాలని గ్రాడ్యుయేట్స్ ని కలిస అభ్యర్థించటం జరిగింది ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం గెలిపించుకుంటే ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు ఉన్న తగు పరిష్కారానికి కృషి చేస్తారని కాబట్టి ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును శ్రీ పేరాబత్తుల రాజశేఖర్ మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి గోదావరి జిల్లాల అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, బత్తుల సతీష్, మార్కండేయులు, ఎలుగుబంట్లు శ్రీనివాస్, శ్రీనివాస్, రాజమేను బుజ్జి, సవరపు సత్తిబాబు, గుబ్బల భాస్కరరావు, దాసరి దొరబాబు, తోట కృష్ణ, ముత్యాలరావు, ముమ్మిడి పుష్పలత, మందరపు చిట్టిబాబు, చల్లంగి మహాలక్ష్మి,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సాగర తీరంలో ప్లాస్టిక్ భూతంపై "సంకల్పం" అడుగులు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ తన పేరుకు తగినట్లుగా సంస్థ సేవా లక్ష్యాల కార్యక్రమాల జాబితాలో ఒక లక్ష్యంగా ప్లాస్టిక్ బూతంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సంకల్పించింది. సాగర తీరంలో సంకల్పం అడుగులు పేరుతో స్వచ్ఛ సంద్రం లక్ష్యంగా సముద్రం ఒడ్డున ఇసుక తిన్నెల్లో పర్యావరణానికి తీవ్ర ముప్పు తెస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి పరిశుభ్రం చేయడంతో పాటు పర్యాటకులు, పర్యావరణ ప్రేమికులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ సనమోహన్ సగిలి విజ్ఞప్తిని తుని శాసనసభ నియోజకవర్గం తొండంగి మండలం తేటగుంట తిమ్మాపురంలోని సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ అందిపుచ్చు కున్నది. తదనుగుణంగా కాకినాడ సముద్ర తీరంలో ఈ సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ అవేర్నెస్ క్లీనింగ్ క్యాంప్ ను ఆదివారం నిర్వహించారు. సముద్ర తీర ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చి దిద్దడంలో భాగంగా స్వచ్ఛ సంద్రం పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థ అధ్యక్షులు ఎడ్ల వరప్రసాద్ నేతృత్వంలో సభ్యులు సంకల్ప జూనియర్స్ సుమారు 40 మంది స్వచ్ఛందంగా కాకినాడ సముద్రం తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు ముక్కలు, ఇతరత్రా చెత్తా చెదారాలను ఏరివేసి అక్కడున్న పర్యాటకులకు 'ప్రకృతి పట్ల పౌరుల బాధ్యత, మెలగాల్సిన తీరు పట్ల అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాంటి పర్యావరణ పరిరక్షణను చేపట్టే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను మనం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతలో చైతన్యం తీసుకొని రావడం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ప్రథమ ఉద్దేశ్యమని సంకల్ప వ్యవస్థాపక అధ్యక్షుడు ఎడ్ల వరప్రసాద్ పేర్కొన్నారు. ప్రతీ కార్యక్రమాన్ని ఒక కుటుంబంలా కలిసి నిర్వహిస్తూ చిన్న పిల్లలు, యువతను ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములుగా చేయడం వలన ఇప్పటి నుండే వారిలో పర్యావరణ పరిరక్షణపై సదవగాహన కల్గించవచ్చని తెలిపారు. ఇప్పటికే తమ సంస్థ బృందం సుమారు 35,000 మొక్కలను నాటిందని, నాటిన ప్రతీ మొక్కను సంరక్షిస్తోందని తెలిపారు. "కర్షక నేస్తం" పేరుతో కడియం నర్సరీల సహకారంతో రైతులకు కొబ్బరి మొక్కల తోపాటు ఇతరత్రా ఉపయోగకరమైన మొక్కలను అందిస్తూ రైతులకు అండగా ఉన్నామని వెల్లడించారు. పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు విత్తన నిధి (సీడ్ బ్యాంక్) నిర్వహణ, అడవులలో "ప్రాజెక్టు వానర " పేరుతో పండ్ల మొక్కలు నాటడం ద్వారా, వన్య ప్రాణులు, పక్షుల సంరక్షణ వంటి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# కొందరికైతే లాభమే




కొత్త ఆదాయం పన్ను (ఐటీ) విధానాన్ని నిపుణులు సంక్లిష్టంగా అభివర్ణిస్తున్న నేపథ్యంలో పన్ను చెల్లిం పుదారులకు నూతన పద్ధతి తప్పక లాభదాయకమేనని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2020-21)గాను శనివారం పార్లమెంట్‌లో మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పుడున్న పన్ను విధానాన్ని కొనసాగిస్తూనే.. మరో కొత్త విధానాన్ని ప్రతిపాదించిన సంగతి విదితమే. అయితే ఈ ప్రతిపాదనపై ఐటీ, ఆర్థిక నిపుణుల నుంచి పెదవి విరుపులు, విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఈ క్రమంలో ఆదివారం తమ బడ్జెట్ ప్రతిపాదనపై మంత్రి స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. అవసరమైతే కొత్త ఐటీ విధానంపై ప్రభుత్వమే మరింత స్పష్టత ఇస్తుందన్నారు. శనివారమే ఈ అంశంపై కొన్ని విషయాల్లో స్పష్టత ఇచ్చాం. ఈరోజు మరిన్ని అనుమానాలను నివృత్తి చేస్తున్నాం. పాత విధానం కంటే కొత్త విధానంలో పన్ను చెల్లింపుదారులు ఎక్కువ గా కట్టాల్సి వస్తే.. అసలు ఎందుకీ విధానాన్ని పరిచయం చేస్తాం అని ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశ్నిం చారు. ఈ క్రమంలోనే అందరికీ కాకపోయినా కొందరికైతే కొత్త పథకం లాభమేన న్నారు. నూతన విధానంలో ఎలాంటి మినహాయింపులుండవని పునరుద్ఘాటించిన మంత్రి.. కొన్ని మినహాయింపులను కలగలిపే కొత్త పథకాన్ని తెచ్చామన్నారు. తాజా బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం రూ.2.5 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఎలాంటి పన్ను లేదన్న కేంద్రం.. రూ.2.5 లక్షల నుంచి 5 లక్షలదాకా గతంలో మాదిరిగానే 5 శాతం పన్ను వేసింది. అయితే రూ.5 లక్షల నుంచి 7.5 లక్షల వరకు 10 శాతం, రూ.7.5 లక్షల నుంచి 10 లక్షలదాకా 15 శాతం, రూ.10 లక్షల నుంచి 12.5 లక్షల వరకు 20 శాతం, రూ.12.5 లక్షల నుంచి 15 లక్షలదాకా 25 శాతం, రూ.15 లక్షలకుపైగా ఆదాయం ఉంటే 30 శాతం పన్నును ప్రకటించారు. పన్ను చెల్లింపుదారులు ఇప్పుడున్న విధానంలోనే కొనసాగడమా?.. కొత్త విధానంలోకి మారడమా?.. అన్నదానిపై స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవచ్చని మంత్రి చెప్పారు. కొత్త విధానంతో రూ.40 వేల కోట్ల వార్షిక ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతున్నదని గుర్తుచేశారు.

**మార్చి ఆఖర్లోగా రెండో విడుత**

రెండో విడుత రుణ ఆధారిత ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్) బాండ్ల జారీ వచ్చే నెలాఖర్లోగా ఉండే అవకాశాలున్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. తొలి విడుత ఈటీఎఫ్ బాండ్ల జారీ ఇటీవలే జరుగగా, దానికి పెద్ద ఎత్తున స్పందన లభించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ సెక్యూరిటీలతో కొత్త రుణ ఈటీఎఫ్‌లను మార్కెట్‌లోకి విడుదల చేయాలని తాజా బడ్జెట్‌లో మంత్రి ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే మార్చి చివర్లోగా మలి విడుత ఈటీఎఫ్ బాండ్ల జారీ ఉండొచ్చని చెప్పారు. గతేడాది డిసెంబర్‌లో భారత్ బాండ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ లేదా భారత్ బాండ్ ఈటీఎఫ్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. దేశంలో ఇది తొలి కార్పొరేట్ బాండ్ ఈటీఎఫ్ కావడం విశేషం.

**ఎన్నారై ట్యాక్స్‌పై స్పష్టత..**

ప్రవాస భారతీయుల (ఎన్నారై)పై బడ్జెట్‌లో ప్రతిపాదించిన పన్నుపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ ప్రతిపాదనపై గందరగోళం నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నారైల విదేశీ ఆదాయంపై పన్ను వేయబోమని, అయితే భారత్‌లో వారి ఆదాయంపై పన్ను చెల్లించాల్సిందేనని చెప్పారు. అనంతరం ఆదాయం పన్ను (ఐటీ) శాఖ విడుదల చేసిన ఓ ప్రకటనలో మిడిల్‌ఈస్ట్, ఇతర పన్ను రహిత దేశాల్లో పనిచేస్తున్న బోనఫైడ్ ఎన్నారై వర్కర్లకు ఎన్నారై ట్యాక్స్ వర్తించదని స్పష్టం చేసింది. రెవిన్యూ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే సైతం పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో పన్ను వ్యవస్థలోని లోపాలను అడ్డం పెట్టుకుని పన్ను ఎగవేతలకు పాల్పడే అక్రమా ర్కులపై కొరడా ఝుళిపించాలనే ఎన్నారై ట్యాక్స్‌ను తెచ్చినట్లు చెప్పారు. ఇక ఎన్నారైల నిర్వచనాన్నీ సవరించారు. ఇంతకుముందు 183 రోజులు లేదా 6 నెలలు దేశంలో ఉండని భారతీయులను ఎన్నారైలు అనేవారు. ఇప్పుడు 245 రోజులకు పెంచారు.

## పేరాబత్తులను గెలిపించండి - గుదే రఘు నరేష్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం గెలిపించాలని కోరుతూ నగరంలోని పలు కళాశాలల్లో , పాఠశాలల్లో కాపునాడు కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘు నరేష్, నగర అధ్యక్షుడు విన్నా వాసు,కాపు నాడు కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. సమస్యల పై పట్టు ఉన్న రాజశేఖరం ను గెలిపించాలని రఘు నరేష్ కోరారు.బ్యాలెట్ లో ఆయన పేరుకి ఎదురుగా ఒకటవ నెంబర్ అంకె వేసి, మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.


## సీతానగరంలో మృత్యుంజయ స్వామి వారి సన్నిధానంలో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ఠ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో ఏటిగట్టు ప్రాంతంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం సమీపంలో ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి వారి సన్నిధానంలో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏకాదశి మహా పర్వదినం పురస్కరించుకొని ఏక వార రుద్రాభిషేక కార్యక్రమం, బిల్వార్చన, మృత్యుంజయ హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం యనమండ్ర సాయి, యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు ఈ అభిషేక కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## గ్రాడ్యుకేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు గెస్ట్ లెక్చరర్ డాక్టర్ శంకర్రావు మల్లవరపు అభ్యర్థన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రాడ్యుకేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు గెస్ట్ లెక్చరర్ డాక్టర్ శంకర్ మల్లవరపు అభ్యర్థన చేసారు.ఎమ్మెల్సీ అభ్యర్థులు ఓటర్లను కలిసి ఓట్లు ఆడగడం కోసం వచ్చినప్పుడు ఒక సంస్థలో బెస్ట్ లెక్చర్ గా పనిచేస్తున్న డాక్టర్ మల్లవరపు శంకర్రావు తన ఆవేదన వ్యక్తం చేశారు. అందులో ముఖ్యంగా గెస్ట్ లెక్చరర్లు ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని అయితే, వారు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు.ఇది వారి వృత్తిపరమైన మరియు వ్యక్తిగత జీవన విధానాలపై ప్రభావం చూపిస్తోందని విన్నపించుకున్నారు.గెస్ట్ లెక్చరర్లకు చాలా తక్కువ వేతనం చెల్లించబడుతోందని,ఇది వారి జీవితోపాధికి సరిపోవడంలేదని, తాత్కాలిక నియామకాల వల్ల భవిష్యత్తుపై అనిశ్చితి పెరుగు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య బీమా, పెన్షన్, ఇతర ఉద్యోగ భద్రతా ప్రయోజనాలు అందడం లేదు.జీతాల చెల్లింపులో ఆలస్యం మరియు అసమానతలు ఉన్నాయన్నారు. గెస్ట్ లెక్చరర్ల సమస్యలను అధికారికంగా వినిపించడానికి సరైన వేదికలు లేవని, గెస్ట్ లెక్చరర్లకు కనీస వేతన హామీ ఇవ్వాలని, తాత్కాలిక నియామకాలను శాశ్వత స్థాయికి తీసుకు రావాలని,ఆరోగ్య బీమా, పెన్షన్, ఇతర ఉద్యోగ ప్రయోజనాలను అందించాలని కోరారు.గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ జోక్యం చేసుకోవాలి.న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రయోజనాలు మరియు ప్రాతినిధ్యం ద్వారా వారి పరిస్థితులను మెరుగుపరిచే విధానాలను అమలు చేయాలని రాజమహేంద్రవరం గవర్న మెంట్ కళాశాల జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం చెందిన డా.ఎస్.శంకరరావు మల్లవరపు గ్రాడ్యుస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను విన్నవించుకున్నారు.

## ప్రభుత్వ రిజర్వేషన్ల ప్రకారం వాళ్లకు లబ్ధిని చేకూర్చే విధంగా కృషి చేస్తా



**- ఎస్సీ మాల నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం**
**- అత్తి సత్యనారాయణ (అనుశ్రీ)**

స్థానిక ఆనంద్ నగర్ జనసేన నగర కార్యదర్శి షాలిని ఇంటి వద్ద పలు వార్డ్ ల ఎస్సి మాల నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డ్ లో పలు సమస్యలు వివరించారు.ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ ఎస్సీలకు అండగా ఉంటామని ప్రభుత్వ రిజర్వేషన్ల ప్రకారం వాళ్లకు లబ్ధిని చేకూర్చే విధంగా కృషి చేస్తానని, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తానని ,ఎవరికి ఏ ఆపద అవసరం వచ్చిన పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిటీ సంయుక్త కార్యదర్శి ఠాగూర్ (పోటునూరి), శ్రీనివాస్, జనసేన నాయకులు నర్సిపూడి రాంబాబు,మసానని బాబు, బొట్టా మహేష్, ప్రసాద్, మంచు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భగవన్నామ స్మరణం సర్వపరిహారం

### గోదావరి తీరంలో సహస్రతో సహస్ర పారాయణం
### హిందూ సమాజంలో హైందవ సహస్ర పారాయణం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భగవంతుని పేర్లు పిల్లలకు పెట్టుకోవడంలో ఆంతర్యం నిత్యం భగవత్ నామ స్మరణ చేయడమేనని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు కల్వకులను శ్రీరామచంద్రమూర్తి అన్నారు. సనాతన ధర్మ వారిధి ఆధ్వర్యం లో ఆదివారం నాడు హిందూ సమాజంలో సనాతన ధర్మవారధి ఆధ్వర్యంలో 1000 మందితో విష్ణు సహస్ర లలితా సహస్ర నామ పారాయణం జరిగింది. ఈ కలికాలంలో భగవాన్ నామస్మరణ విన్నను, పలికినను, ఎంతో పుణ్యమని అన్నారు.నేడు సమాజంలో మానవులు ఎన్నో ఒత్తిడిలకు గురవుతున్నారని, వారి జీవనాలు బాగుపడడానికి నామ స్మరణ ఒక్కటే ముఖ్యమని తెలిపారు. భవసాగరంలో ఉన్న అరణ్యాన్ని గొడ్డలితో చీల్చడానికే లలితా సహస్రం విష్ణు సహస్రనామాలు ఆవిర్భ వించాయన్నారు. సమాజంలో ఒక్క మానవుడు మాత్రమే నామస్మరణ చేయగలడని, మిగిలిన ఏ జీవి నామస్మరణ చేయలేవ అన్నారు. ఆ భాగ్యాన్ని భగవంతుడు మానవులకు మాత్రమే ఇచ్చాడని తెలిపారు. కార్యక్రమ సంధానకర్త మిర్తిపాటి వెంకట రామయ్య అనుసంధానకర్త చిట్టాప్రగడ రాధాకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మాదిరాజు శ్రీనివాస్, నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దూర్వాసుల సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. హరే శ్రీనివాస భజన బృందం ఆధ్వర్యంలో మంచిరాజు హేమలత బృందం ఈ లలిత విష్ణు సహస్రనామాలను పారాయణం చేసింది.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, ప్రముఖ వైద్యురాలు కె అనురాధ, నగర ప్రముఖులు అజ్జరపు హరిబాబు, సనాతన ధర్మవారది కార్యకర్తలు కులకర్ణి చంద్రశేఖర్, ఐటి ప్రముఖులు తటవర్తి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. హిందూ సమాజం నిర్వాహకులు న్యాపతి సుబ్బారావు ను గురుతుల్యులు సత్కరించారు.

## డీఎంహెచ్ స్కూల్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**- చదివిన పాఠశాలను మరచిపోవద్దు..**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక దానవాయిపేట మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల నందు ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష అట్ట, పెన్ను, పెన్సిల్, స్కేల్, రబ్బర్ వంటి పరీక్షల సామాగ్రిని పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదివిన పాఠశాలను మరచిపోవద్దు, మమల్ని చూసి మీరు కూడా భవిష్యత్తులో ఈ పాఠశాలకు మీ వంతు సేవ చేయండి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్,సునీల్, దివాకర్, పూర్వపు



విద్యార్థులు నిర్మల్ కుమార్,మురళి, బాబీ,మూర్తి, శ్రీను, రాజేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.అనంతరం ఈ సందర్భంగా తోటి మిత్రుడు ప్రభాకర్ న్యాయవ్యాద వృత్తిలో రాణిస్తున్న సందర్భంగా సత్కరించటం జరిగింది.

## శివరాత్రికి పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలి..







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం ఉదయం స్థానిక గోదావరి గట్టున ఉన్న మార్కండేయ స్వామి గుడి రేవు ను గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు,ఎన్ ఎస్ ఎస్. సభ్యులు ఘాట్లను శుభ్రం చేయడం జరిగింది. డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ వచ్చే శివరాత్రి కి లక్షలాదిగా రాజమండ్రి నగరానికి గోదావరి నదిలో పుణ్య స్నానమాచరించడానికి భక్తులు వస్తుంటారని వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ , సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మున్సిపల్ కమిషనర్ లు పూర్తి ఏర్పాట్లు చెయ్యాలి. పుణ్యస్నానాలు ఆచరించే ఘాట్లను మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో కొన్ని ఏర్పాట్లు చేశారని ఇంకా తాత్కాలిక, డస్ట్ బిన్నులు,తాత్కాలిక టాయిలెట్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేదని వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. శివరాత్రి ముందు రోజు రాత్రి నుండే కొవ్వూరు నుండి నాలుగవ బ్రిడ్జి

**మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**బిసిఏ విద్యార్థినికి ల్యాప్ టాప్ బాహుకరణ**
**డాక్టర్ టి.కే.విశ్వేశ్వర రెడ్డి**

మీదుగా వచ్చే వాహనాలను కాతేరు దగ్గర దింపకుండా కొంతమూరు దగ్గర దిగేటట్లు ట్రాఫిక్ పోలీసు వారు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను కంట్రోల్ చేయాలని అలాగే గోదావరి గట్టుకు దగ్గరగా ఉన్న రోడ్లపై ట్రావెల్ బస్సులు, లారీలు, కారులు, ఇతర వాహనాలపై ట్రాఫిక్ ఆంక్షలు పోలీసు వారు కఠినంగా అమలు చేయాలి అని చెబుతూ మల్లయ్యపేట నుండి పేపర్ మిల్ వరకు రోడ్డు మధ్యన కట్టిన డివైడర్ వల్ల ట్రాఫిక్ ఇబ్బంది చాలా ఎక్కువగా జరుగుతుందని అక్కడ ఎక్కువ మంది పోలీసు వారిని ఉంచి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా శివరాత్రి రోజున కాపలాగా ఉంచాలని గోదారి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి సూచించారు. రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బీ.సీ.ఏ)డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి కళ్ళు సరిగా కనపడకపోవడం వలన భూతద్దం పెట్టుకొని చదవడం వల్ల చదువుకోడానికి ఇబ్బంది పడుతున్న సందర్భంలో ఆ విద్యార్థినికి తోషిబా కంపెనీ ల్యాప్ టాప్ ను ఉచితంగా బహుకరించారు. రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఇటువంటి సేవా కార్యక్రమంలో వాళ్లని కూడా భాగస్వాములను చేస్తున్నామని తద్వారా వారికి ఉద్యోగం వచ్చిన తర్వాత అదే సేవభావం కొనసాగించి ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు ఎస్.వి.వి. రెడ్డి,ఎన్. అప్పారావు, దొంతుమల్ల రామ్ కుమార్, రాజమహేంద్రి మహిళా కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎన్.ఎస్.ఎస్. పి. ఓ.దంటు వీర వెంకట్రావు,వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సి.ఎం పవన్ కళ్యాణ్ పెన్ డ్రైవ్ కథనాలపై సి బి ఐ ధర్యాప్తుకు ఆదేశించాలి

**- మేడా శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు రాష్ట్రాలపై విషం చిమ్ముతున్న మోదీ సర్కార్ కు బుద్ధి చెపుదాం ఏకం కండి అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.. ఆంధ్రప్రదేశ్ కు ఉప ముఖ్యమంత్రిగా ప్రచారంలో వున్నటు వంటి కొణిదల పవన్ కళ్యాణ్ కు సంబందించి తన వ్యక్తిగతానికి సంబంధించి రెండు పెన్ డ్రైవ్ లు కిరణ్ రాయల్ అనే జనసేన పార్టి వ్యక్తి వద్ద వున్నాయంటు లక్ష్మి అనే ఒక మహిళ చేసిన ఆరోపణలు ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను దిగజార్చే విధంగా వుందని ,పవన్ కళ్యాణ్ రాజకీయ భలహీనతలకు తలొగ్గుతున్నారనే పొంతన లేని మాటలను గమనిస్తున్న ఆంధ్రులకు ఆ మహిళ చేసిన ఆరోపణలపై నిగ్గు తెల్చాల్సిన అవసరం వుంది.పవన్ కళ్యాణ్ పై వచ్చిన పెన్ డ్రైవ్ ల ఆరోపణలు రాష్ట్ర ప్రతిష్టను ఎంతగానో అపకీర్తికి కారణంగా మారాయని, ఆంధ్రప్రదేశ్ వంటి మహెూన్నత రాష్ట్రానికి మంత్రి (ఉప ముఖ్యమంత్రి)గా ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ పై ఆరోపింప బడుతున్న పెన్ డ్రైవ్ ల





వ్యవహారం మన యువత యుక్త వయస్సు భవిష్యత్ పై ప్రభావం చూపుతుంది.ప్రశ్నిస్తాను అంటు వచ్చిన పవన్ కళ్యాణ్ వంటి నేత ప్రస్తుత తీరుతో కొన్నాళ్ళు సన్నిహితంగా నడిచిన అఖిల పక్ష పార్టీల సన్నిహితులు పవన్ కళ్యాణ్ ఒక్కసారిగా ఊసరవెల్లి రాజకీయాలకు బానిసగా మారిపోవటానికి పెన్ డ్రైవ్ ల కారణమనే అనుకోలా ! పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించాలి . లేకుంటే ఆంధ్రప్రదేశ్ పాలన కుంటుపడి విష రాజకీయ కాలుష్యంతో కాలయాపన రాజకీయాలతో కాలక్షేపం జరుగుతుందని , తద్వారా అభివృద్ధి బ్రష్టు పట్టి పోతుందని , కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు సన్నిహితుగా ఉంటు తన రాజకీయ ఉనికిని చాటుకుంటున్న పవన్ కళ్యాణ్ పై వస్తున్న పెన్ డ్రైవ్ ల ఆరోపణలపై నిగ్గు తేల్చల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని , పవన్ కళ్యాణ్ పై వస్తున్న పెన్ డ్రైవ్ ల పెను వివాదంపై సి బి ఐ ధర్యాప్తుకు ఆదేశించి పవన్ కళ్యాణ్ కు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి ,సిమ్మా దుర్గారావు ,దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ ,ఎం డి హుస్సేన్ ,దుడ్డే త్రినాద్ , దోషి నిషాంత్ ,గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ ,బస సోనియా,శీరపు నాగేశ్వరి ,నాగురి అన్నపూర్ణ, మాసా లక్ష్మి,సుంకర వెంకట భాస్కర రంగారావు ,చల్లా సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

## 24 నుంచి శివరాత్రి ధ్యాన జ్ఞాన మహెూత్సవాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బ్రహ్మర్షి పితామహా పత్రీజీ దివ్య ఆశయాలతో స్వర్ణమాల పత్రీ అమ్మ ఆధ్వర్యంలో సుదర్శన చక్రం, ధ్యానం యాగం మహెూత్సవాలను సోమవారం నుంచి ఐదురోజులపాటు నిర్వహిస్తున్నట్లు పత్రీజీ మహిళ చైతన్య కమిటీ ప్రతినిధులు శైలజ, సుష్మ,చెప్పారు. గౌతమ ఘాట్ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో ఘాట్ లోనే ప్రతిరోజూ తెల్లవారు ఝూమున ధ్యానంతో మొదలై రాత్రి 9గంటలవరకు కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. గౌతమ ఘాట్ లో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. శ్వాస మీద దృష్టి నిలిపి ధ్యానం చేస్తే ఆరోగ్యం, ఆనందం, బ్రహ్మానందం పొందుతామని శైలజ చెప్పారు. గత 18ఏళ్లుగా తాము చేస్తున్నామన్నారు. ప్రపంచమంతా శాఖాహార జగత్, ధ్యాన జగత్, పిరమిడ్ జగత్ కావడానికి మహిళా చైతన్యం ముందడుగు

**- గౌతమ ఘాట్ లో 28 సాయంత్రం వరకు 5రోజులపాటు నిర్వహణ**
**- శ్వాస మీద దృష్టి నిలిపి ధ్యానం చేస్తే ఆరోగ్యం, ఆనందం..**
**- పత్రీజీ మహిళ చైతన్య కమిటీ ప్రతినిధులు శైలజ, సుష్మ వెల్లడి**

వేయాలన్నారు. కుటుంబంలో మహిళ ధ్యానం చేస్తే, ఆ కుటుంబమంతా ఆచరిస్తుందని, అన్ని కుటుంబాల్లో ఇలా జరగాలనే ఉద్దేశ్యంతో ఈ ఐదు రోజుల కార్యక్రమానికి అందరూ రావాలని ప్రచారం చేస్తున్నామన్నారు. ఇప్పటికే అన్ని వార్డుల్లో ప్రతి ఇంటికీ ఆహ్వానం అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు శైలజ వివరించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమానికి హేమా హేమీలైన గురువులు వస్తున్నారని తెలిపారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, స్నాక్స్ వంటివి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నిత్య విద్యానంద భారతి, శ్రీధర్ యోగి, భిషమయ్య గురూజీ, రామ్ లక్ష్మణ్ మాస్టర్లు, నజీర్ బాషా తదితరులు వస్తున్నట్లు సుష్మ వివరించారు.



యూత్ విభాగానికి చెందిన అశ్వద్ నారాయణ మాట్లాడుతూ ఐదేళ్ల పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ధ్యానం చేయవచ్చని, దీనివలన మానసిక వత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కొత్త రామమోహన్ రావు మాట్లాడుతూ చాలా ఏళ్ల నుంచి ధ్యానం చేస్తున్న తాము మంచి ఫలితాలు పొందుతున్నామని తెలిపారు. పిరమిడ్ ధ్యానం వలన మరింత ప్రయోజనం ఉంటుందని, పిరమిడ్ నిర్మాణం కోసం స్థల సేకరణకు దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. వాకర్స్ పక్షాన కృష్ణ మాట్లాడుతూ వాకర్స్ తరపున సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. లలిత, నాగవల్లి, సూర్యకళ, దివాన్ జి తదితరులు పాల్గొన్నారు.

## గాదరాడలో లెట్రిన్ వ్యర్ధాలతో ప్రజలు అగచాట్లు

**- పంచాయతీఅధికారులు చర్యలు తీసుకోవాలి**

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని గాదరాడ గ్రామంలో ప్రధాన రహదారిపై రామాలయం నుండి శివరామకృష్ణ ఇంటి వరకు లెట్రిన్ వ్యర్థాలను రోడ్డుపైకి వదలడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భాజపా జిల్లా నాయకులు చీర్ల దొరబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాదరాడ గ్రామంలో ప్రధాని రహదారిపై ఉన్న పెద్ద రామాలయం నుండి డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు లెట్రిన్ వ్యర్థాలు రోడ్డుపైకి వదలడంతో రోడ్డు మీద రాకపోకలు సాగించడానికి గ్రామస్తులతో పాటు పలు గ్రామాల ప్రజలు తీవ్ర అసహనం చేస్తున్నారు. గ్రామంలో ప్రతిరోజు శివాలయానికి వెళ్ళే భక్తుల పరిస్థితి అత్యంత బాధాకరం. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని, ప్రజారోగ్యాన్ని రక్షించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చీర్ల దొరబాబు కోరుతున్నారు. లేని



పక్షంలో ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళతామని ఆయన అన్నారు.


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



## కూటమి అభ్యర్థి పేరా భక్తుల రాజశేఖర్‌కి మీ ఓటు వేయండి-కూటమి నాయకులు

కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం లో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా భక్తుల రాజశేఖర్ ని గెలిపించాలి అని కూటమి నాయకుల జోరు ప్రచారం కొనసాగినది. ఈనెల 27 వ తారీఖున జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి అభ్యర్థి అయిన పేరా భక్తుల రాజశేఖర్ కి ఒకటవ నంబర్ బ్యాలెట్ నందు ఒకటవ నంబర్ వేసి గెలిపించాలని, కూనవరం టేకుల బోరు గ్రామాలలో కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ భరపాటి ప్రకాష్ రావు, మండల నాయకులు గడ్డిపాటి ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే షరీఫ్, జనసేన మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ బుదుగుల బద్రి,జనసేన నాయకులు కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్,బీజేపీ నాయకులు నోముల రామారావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్న మహిళ రక్షక్ టీం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్ట్స్ కాలేజీ సమీపంలో విద్యార్థులకు మహిళ రక్షక్ టీం కౌన్సిలింగ్ ఇచ్చారు.. సోమవారం విధుల్లో భాగంగా పలు విద్యాసంస్థల సమీపంలో మహిళా రక్షక్ టీం విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. పబ్లిక్ లోను, కాలేజీ లోనూ ర్యాగింగ్ మరియు ఈవ్ టీజింగ్ ఎవరైనా చేసిన తమ దృష్టికి తేవాలని హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నగరంలో సమస్యాత్మక ప్రాంతాల్లో కౌన్సిలింగ్ ఇస్తామని ఆయన అన్నారు. ప్రతిరోజు నగరంలో దాదాపు అన్ని విద్యాసంస్థలను కవర్ చేసుకుంటూ డ్యూటీ చేస్తున్నామని, సమస్య ఏదైనా తెలిసిన వెంటనే మహిళా రక్షక్ వాహనంలో వెళ్లి సమస్య పరిష్కరించే విధంగా తమ యాక్షన్ ప్లాన్ దిశా నిర్దేశం అమలు చేసే విధంగా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాలు ఇచ్చారని పోలీసులు తెలిపారు. గతంతో పోల్చుకుంటే మహిళా రక్షక్ టీం వచ్చిన తర్వాత కాలేజీల్లో, బయట అమ్మాయిలపై అగత్యాలు తగ్గాయని పలువురు విద్యార్థులు తెలిపారు.





# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పనులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించొద్దు

- యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు
- మున్సిపల్ కార్మికుల సమస్యలపై ధర్నా..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే మున్సిపల్ శాఖకే ఆ బాధ్యత వహించాలని, వీటిని ప్రైవేట్ వ్యక్తులకు, బడా కంపెనీలకు వారి ఏజెన్సీలకు అప్పచెప్పుదామనే మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలను తీవ్రంగా పరిగణించిన అంశం అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు విమర్శించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో తాటిపాక మధు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే మున్సిపల్ శాఖ కి ఆ బాధ్యతలు అప్పగించాలని, కనీస వేతనలు 35000 చెల్లించాలని, మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాలు చెల్లింపు, పనులు అప్పగింత నిర్వహణ, సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే




పూర్తి బాధ్యతలు ఉండాలని ఆయన కోరారు ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీలకు అప్పగించొద్దని మధు డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ తక్షణమే చేయాలని ఆయన అన్నారు. కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్లో ఎన్కోస్మెంట్ మరియు మూడు డిఏలు తక్షణమే విడుదల చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంపుకే గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచాలని, జనాభా ప్రతిపదికన కార్మికులను పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కార్మికులకు వర్తించాలని, 15 సంవత్సరాలుగా రిక్షా కార్మికులకు స్కూల్స్ స్వీపర్ల వేతనాలు పెంచలేదని, తక్షణమే వారికి వేతనాలు పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన రిటైర్మెంట్ కార్డు ప్రస్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు అవకాశం కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ, కార్మికుల వలె కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఉద్యోగ కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, మధు డిమాండ్ చేశారు పనిముట్లు కొడతా తీర్చాలని, బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, ఆప్కోస్ మరణించిన కార్మిక కుటుంబాలకు ఉద్యాగలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సంగిరెడ్డి రమణ,ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు,ఏ ఐ వై ఫ్ జిల్లా కార్యదర్శి టీ త్రిమూర్తులు, ధనాల దుర్గమ్మ, బంగారు గిరిబాబు, గుడుపు గిరి, నంద కిషోర్, ముత్యాల మురళి, శారద, పోలమ్మ, అల్లం బాలు, శ్రీనివాస్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న చేస్ నిధులు కార్మికులకు చెందాలి






- కార్మికులకు ఇవ్వవలసిన పథకాలు సమగ్రంగా వర్తింప చెయ్యాలి..
- సిఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చాలి..
- కార్మికశాఖమంత్రి సుభాష్ కార్మికుల సమస్యలపై స్పందించాలి..
- రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నాలో బొజ్జా రామకృష్ణ డిమాండ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీసు వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు.భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు, గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బొజ్జా రామకృష్ణ మాట్లాడుతూ ధర్నాలో 2018 నుండి భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ పరంగా ఎటువంటి సహకారం లేనందున 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మేనిఫెస్టోలో భాగంగా భవన నిర్మాణ కార్మికులకు వంద రోజుల్లో సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ ఫలాలు అందిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం అధికారం లోకి వచ్చి వంద రోజులు దాటిపోయి 200 రోజులైనా సరే కార్మికులకు ఎటువంటి న్యాయం చేయలేని కారణంగా దానిని నిరసిస్తూ ధర్నా ను చేపట్టాం.. రాష్ట్రంలో కార్మికుల పేరు చెప్పి బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వద్ద చెస్ వసూలు చేస్తూ సంక్షేమ బోర్డు లోకి వెళుతూ ఉన్నాయి. ఆ సొమ్ము ఇంత వరకు కార్మికులకు ఉపయోగించిన దాఖలాలు లేవు, గతంలో అనగా 2018లో కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పెళ్లి కానుక 20000,సహజ మరణం రెండు లక్షల ఇరవై వేలు, ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయిన వారికి ఆర్థికంగా రెండు లక్షలు సహాయం ఇచ్చేవారు, యాక్సిడెంట్లో చనిపోయిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చేవారు.ఈ రోజున ఆ పరిస్థితి లేదు కాబట్టి కార్మికులందరూ కూడా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి వచ్చినది కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికైనా కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ కచ్చితంగా అమలు చేయాలని అలాగే ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని కార్మికులకు బి ఓ సి కార్డు ఉండి కూడా ఉపయోగం లేని పరిస్థితి తయారైనదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ లేని ఎడల ప్రతి కార్మికుడు రోడ్లపైకి వస్తారని అనంతరం లేబర్ డిపార్ట్మెంట్ ముట్టడి చేస్తామని, అలాగే భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి దేవగుప్త శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలని తద్వారా కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేసినారు అలాగే రాజమహేంద్రవరం ప్లంబర్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ కొండపల్లి నాగేశ్వరావు గారు మాట్లాడుతూ కార్మికులు పనులు లేక ఎంతో వేదన పడుతున్నటువంటి పొరుగు రాష్ట్రాల నుంచి నుంచి ఇక్కడ తక్కువ రేట్ లో చేసి మా ఉపాధిని పూర్తిగా దెబ్బతిస్తున్నారని ఈ వలస కార్మికులను అరికట్టాలని అలాగే ప్రభుత్వం ఏ విధమైన స్కీమ్స్ ఉన్నాయో అవన్నీ కూడా వెంటనే మంజూరు డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కి మన భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మహేష్, గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కమిటీ సభ్యులు, విశ్వకర్మ వడ్రంగి పని వాళ్ళ సంఘం ట్రేడ్ యూనియన్ కమిటీ ప్రెసిడెంట్ దేవగుప్త శ్రీనివాస్ సెక్రటరీ పిలియానం వీరబాబు, రాజమహేంద్రవరం ప్లంబర్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కమిటి ప్రెసిడెంట్ కొండపల్లి నాగేశ్వరరావు సెక్రటరీ గుత్తుల ప్రకాష్,రాజరాజ నరేంద్ర పెయింటర్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కమిటీ ప్రెసిడెంట్ కూరపాటి రాజన్న మహేష్, తాపీ పనివాళ్ల సంఘం కమిటి కాతేరు ప్రెసిడెంట్ బాబురావు, ఏఐటియుసి మహేష్ ,అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకను గెలిపించుకుందాం

- జెడిఎఫ్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిష్కలంక ప్రజా సేవకులు కె.ఎస్. లక్ష్మణరావుని గెలిపించడం ద్వారా ప్రజావాణిని శాసన మండలిలో ప్రజల గొంతుకగా వినిపించే అవకాశాన్ని పొందాలని జై ఆంధ్ర డెమొక్రటిక్ ఫోరం ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి అధ్యక్షతన ఈనెల 24వ తేదీ గుంటూరులోని గీతా కేఫ్ హెూటల్ లో జరిగిన ఆత్మీయ సమావేశానికి పలు పౌర సంస్థలు నేతలు హాజరైనారు. మేడా శ్రీనివాస్ ప్రసంగిస్తూ కె.ఎస్. లక్ష్మణరావు గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై నిరంతరం కృషి చేస్తున్నారని, గత 14 సంవత్సరాలుగా శాసనమండలి సభ్యునిగా ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ నిజాయితీగా, నిబద్ధతో, అవినీతి రహితంగా కృషి చేస్తున్న మహానేత కె.ఎస్. లక్ష్మణరావుని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ కె.ఎస్.లక్ష్మణరావు ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ కార్యదర్శిగా, ప్రజా చైతన్య వేదిక, జనవిజ్ఞాన వేదికల వ్యవస్థాపకులలో ఒకరిగా, ఆదర్శ అధ్యాపకునిగా, పోటీ పరీక్షల బోధకునిగా, రచయితగా, వక్తగా ప్రజల ఆదరణ పొందిన ఉద్యమ నేత కె.ఎస్.లక్ష్మణరావు గెలుపు కోసం కుల, మత, వర్గ రాజకీయాలకతీతంగా కృషి చేయాలని అంగ, అర్థ బలాలను అధిగమించి తోడ్పాటును అందించాలని పట్టబద్రుల ఓటర్లందరికీ విజ్ఞప్తి చేశారు. గత 14 సంవత్సరాలుగా శాసనమండలి సభ్యునిగా ఉంటూ




ప్రభుత్వం హైదరాబాద్ లో కేటాయించిన ఇంటి స్థలాన్ని తిరస్కరిస్తూ మరోవైపు తనకు లభిస్తున్న వేతనంలో సగభాగాన్ని తాను నమ్మిన ఆశయాల అమలు కోసం ఖర్చు చేస్తూ ఉండటం అభినందనీయమన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ శాసనమండలిలో ప్రజల సమస్యలను వినిపించడానికి కె.ఎస్.లక్ష్మణ రావు గెలుపు అవసరమన్నారు. వామపక్ష భావాలతో ప్రజా శ్రేయస్సు కై నిరంతరం ఉద్యమిస్తున్న కె.ఎస్.లక్ష్మణరావు ను రాజకీయాలకు అతీతంగా గెలిపించుకోవాలన్నారు.

అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి ప్రసంగిస్తూ రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక విషయాలపై తన ప్రసంగాల ద్వారా నిరంతరం ప్రజలలో చైతన్య దీప్తిని వెలిగిస్తున్న లక్ష్మణరావు గెలుపు కోసం అన్ని పౌర సంస్థలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడానికి సదస్సులు, చర్చా గోష్టులు నిర్వహించడం, పుస్తకాలను ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని కలిగిస్తున్న కె.ఎస్. లక్ష్మణరావు శాసనమండలిలో కొనసాగాలని కోరారు. విభజిత ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడడానికి – కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రాబట్టుకోవడానికి ప్రజల వాణిని శాసనమండలిలో ప్రతి ధ్వనించడానికికె.ఎస్.లక్ష్మణరావు ని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని వివరించారు. ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు పి. మల్లికార్జునరావు ప్రసంగిస్తూ ప్రజా క్షేత్రంలో, ప్రజా ఉద్యమాలలో నిరంతరం కనిపించే అతి కొద్ది మంది నాయకులలో కె.ఎస్.లక్ష్మణరావు ఒకరిని, ప్రజా సమస్యలపై జరిగే ధర్నాలు, ప్రదర్శనలు, నిరసన ర్యాలీలలో పాల్గొంటూ అనేక సందర్భాలలో అరెస్టు అయిన కె.ఎస్.లక్ష్మణరావుని పట్టభద్రుల ఓటర్లు ప్రలోభాలకు లోను కాకుండా తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డా.టి.సేవ కుమార్,డా.జాన్ బాబు,దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, బ్యాంకు యూనియన్ నాయకులు ఎం. సాంబశివరావు, జనవిజ్ఞాన వేదిక నేత గోరంట్ల వెంకట్రావు, కాపు శ్రీనివాస్,పాములు రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రత పై సెమినార్

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థ శాస్త్రము మరియు వాణిజ్య శాస్త్రము ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించినట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అర్థశాస్త్ర విభాగాదిపతి జి. వెంకటరావు మరియు వాణిజ్యశాస్త్ర విభాదిపతి జి. హారతి ప్రస్తుత కాలం లో ప్రజలుఆర్థిక అక్షరాస్యత లేమితో ఎదురు కొంటున్న సమస్యలు వివరించి, సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియజేసారు. కార్యక్రమానికి, పిఠాపురం రాజా కళాశాల వాణిజ్య శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ జె.పాండురంగారావు ముఖ్య వక్త గా విచ్చేసి " కృత్రిమ మేధస్సు యుగంలో ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ భద్రత" అనే అంశం పై విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాతూ ఆర్థికాభివృద్ధి చెందడం లో మరియు ఆర్థిక లావాదేవీలు జరిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ నేరాలు జరుగు తున్న ఈరోజులలో వాటి బారిన పడకుండా జాగ్రత్తలు




తీసుకోవాలనీ తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం. శేఖర్ మాట్లాడుతూ నేటి కాలంలో అనేక సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి ఈ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉన్నప్పుడే ఆర్థిక నేరాలను అరికట్టగల మన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డాక్టర్.వై.పద్మ, కె.శకుంతల,కె. శైలజ,యం. నాగమోహన్ రావు,కె శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, రాజబాబు, జి.సాయి కుమార్, యన్.రమేష్, బి.శ్రీనివాసరావు, యన్ వి వి యస్ యన్ మూర్తి తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విధ్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వంతో మెలిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం మధురపూడి విమానాశ్రయం సమీపంలో యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వస్తున్న కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యకిషోర్ తన వాహనాన్ని ఆపి,అంబులెన్స్ కి సమాచారం అందించారు.అప్పటికే యువకుడు తలకు బలమైన గాయం కావడం,అంబులెన్స్ రావడంతో జాప్యం కావడంతో సీఐ తన వాహనంలోనే వైద్యం నిమిత్తం క్షతగాత్రుడిని రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకెళ్లమని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. క్షతగాత్రుడుని హుటాహుటిన తీసుకోవడంతో అక్కడున్న ప్రయాణికులు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిర్ణయాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సిఐ సత్యకిషోర్ మాట్లాడుతూ వాహనాలపై ప్రయాణించేవారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని,



దానివల్ల ప్రయాణ సమయంలో సంభవించే ప్రమాద నష్ట తీవ్రతను తగ్గించడానికి వీలుంటుందన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ చిన్నారులు కదలికలపై తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంతో ప్రయాణించకుండా సురక్షితంగా గమ్యం చేరాలన్నారు. విద్యార్థులు, మితిమీరిన వేగాలతో ప్రయాణిస్తూ, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## సీతారాంపురంలో అధికారులు అఖిలపక్ష నాయకుల తీరు అమానుషం

- దాతల పేర్లు తొలగింపు దుర్మార్గం
- మాజీ సర్పంచ్ పలివెల

కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్: రాజానగరం మండలం సీతారాంపురం గ్రామంలో అధికారులు అఖిలపక్ష నాయకుల తీరు చాలా అమానుషంగా ఉందని మాజీ సర్పంచ్ పలివెల వీర సత్యనారాయణ ఎంపీటీసీ నాగమళ్ళ కృష్ణార్జున తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. సీతారాంపురంలో పలివెల తదితరులు పాత్రికేయులతో మాట్లాడుతూ సీతారాంపురం గ్రామ అభివృద్ధికి తన కుటుంబం, తాను ప్రజల సహాయ సహకారంతో అహర్నిశలు శ్రమించామన్నారు. ఇప్పుడు కొద్దిమంది స్వార్ధపరులు శ్రీకృష్ణ బృందావన్ కి స్థలధాత పేరు తొలగింపు చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా వైయస్సార్ జగనన్న కాలనీకి తమ ప్రమేయం లేకుండా అన్యాయంగా రోడ్డు వేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు



విస్తరణలోను కొందరు అధికారులు గ్రామంలో స్వార్ధపరులతో చేతులు కలిపి తమ వర్గం వారి దగ్గర తక్కువ స్థలం తీసుకుంటూ, వ్యతిరేకవర్గం వారి దగ్గర ఎక్కువ స్థలం సేకరించడం చాలా దుర్మార్గమన్నారు. గ్రామంలో ప్రజలు అన్ని విషయాలను నిశ్చితంగా పరిశీలిస్తున్నారని, ప్రజలే వారికి తగిన గుణపాఠం చెప్తారన్నారు. మండల అభివృద్ధి అధికారిణి గ్రామంలో అభివృద్ధివైపున నిలబడి, గ్రామానికి మేలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలివెల గోవింద్, మందాల బాబ్జి, పలివెల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష సంపద కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో రాజమహేంద్రవరం ఐకాన్స్ వారు 'వృక్షో రక్షతి రక్షితః'కార్యక్రమలో భాగంగా కోర్టు ఆవరణలో ఉన్న వృక్షాన్ని రాజమహేంద్రవరం ఐకాన్స్ సహకారంతో తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నంసింహ కిషోర్ లు వృక్షాన్ని నాటారు. గంధం సునీత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వృక్ష సంపద కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సమాజ హితం కోరే ఇటువంటి ఘటనలు భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలి అని గంధం సునీత పేర్కొన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ తీగల రాజా మాట్లాడుతూ ఎంతో వినూత్నమైన ప్రాజెక్టులను చేపట్టడంతో పాటు, క్యాన్సర్ అవగాహన,డెంటల్ చికిత్సలు వంటి అనేక వైద్య సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తోంది. చెట్ల పరిరక్షణలో భాగంగా





ఇప్పటివరకు 21 చెట్లను పునరావాసం చేసి తిరిగి నాటడం క్లబ్ సాధించిన మరో ముఖ్యమైన ఘనత. ప్రధానంగా కుమారదేవం లోని 110 సంవత్సరాల వయస్సున్న "సినిమా చెట్టు" వరద ప్రభావంతో నేలకూలి నప్పటికీ, దానిని మళ్లీ బ్రతికించి తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడంలో రోటరీ ఐకాన్స్ చరిత్ర సృష్టించింది అని రాష్ట్రంలో ఎక్కడైనా చెట్ల పునరా వాసం అవసరమైతే, మా రోటరీ క్లబ్ పూర్తి సహాయ సహకారాలు అంది స్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రొటేరియన్ చార్టర్ ప్రెసిడెంట్ రొటేరియన్ ఇమ్మన్ని వెంకట్, సెక్రటరీ రొటేరియన్ సురేష్, ఉదయగిరి, ప్రాజెక్ట్ చైర్మన్ రైతు బిడ్డ రొటేరియన్ అర్.దుర్గా ప్రసాద్,ఇతర 20 మంది రొటేరియన్లు పాల్గొన్నారు.

# మోడ్రన్ లుక్‌లో రకుల్



రకుల్ ప్రీత్ సింగ్.. ఎప్పుడూ కూడా తన గ్లామర్ స్టైల్‌తో సోషల్ మీడియాలో హల్‌చల్ చేసే హీరోయిన్. రకుల్ ప్రీత్ సింగ్.. ఎప్పుడూ కూడా తన గ్లామర్ స్టైల్‌తో సోషల్ మీడియాలో హల్‌చల్ చేసే హీరోయిన్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోషూట్ ఇమేజస్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. తెల్లటి కార్సెట్ టాప్, బ్లాక్ కార్గో ప్యాంట్ ధరించి, స్టైలిష్ పోజులతో రకుల్ ఆకట్టుకుంటోంది. ఆమె తన ఫేవరేట్ అవుట్‌ఫిట్ అంటూ ఈ ఫోటోలను షేర్ చేయడం, నెటిజన్లను మరింత ఆకర్షిస్తోంది. ఫొటోల్లో రకుల్ ప్రీత్ సింగ్ తన లుక్‌కి మోడ్రన్ టచ్ ఇస్తూ సింపుల్ యట్ క్లాసీ స్టైల్‌లో కనిపించింది. ఆమె ధరించిన వైట్ కార్సెట్ టాప్ ఆమె ఫిట్‌నెస్‌ను హైలైట్ చేస్తోంది. ముఖ్యంగా నడుము వయ్యారాలు మరింత హైలెట్ అవుతున్నాయి. బ్లాక్ ప్యాంట్‌తో కలిపిన ఈ అవుట్‌ఫిట్ ఆమె లుక్‌కి మరింత బూస్ట్ ఇచ్చింది. మెటాలిక్ హాండ్ జ్యూవెల్రీ, హూప్ ఇయర్రింగ్స్, స్టైలిష్ షూస్ తో ఆమె లుక్ మెరిసిపోతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలను పంచుకుంటూ, ఇలా ఉండే అవుట్ ఫిట్స్ నా ఫేవరేట్ అనే క్యాప్షన్ ఇచ్చింది రకుల్. ఈ లుక్‌లో ఆమె తన సొగసుతో మాత్రమే కాకుండా, తన కాన్ఫిడెన్స్ తో కూడా మెరిసిపోతుంది. ఆమె చూపులు, ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు మరింత లైఫ్ ఇస్తున్నాయి. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ తన కెరీర్‌లో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో కొన్ని ప్రాజెక్ట్స్ చేస్తూనే, సౌత్ చిత్ర పరిశ్రమలో కూడా తన గుర్తింపు కాపాడుకుంటోంది. ఈ ఫోటోషూట్ ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరోసారి నిరూపించాయి. ఇక చివరగా తెలుగులో అమ్మడు 2021లో కొండపొలం అనే సినిమాలో కనిపించింది. ఆ తరువాత బాలీవుడ్ లో అలాగే తమిళంలో బిజీగా కనిపించింది. ముఖ్యంగా ఆమె ఆశలు పెట్టుకున్న కొన్ని సినిమాలు సరైన ఫలితాన్ని ఇవ్వలేదు. ఇండియన్ 2 బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలివడం కూడా ఆమె కెరీర్ పై ప్రభావం చూపింది. మరి రాబోయే ఇండియన్ 3తో అయినా అమ్మడు ఫామ్ లోకి వస్తుందో లేదో చూడాలి.

# పూల్ సైడ్ స్వర్గం చూపిస్తున్న నటి

తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. జాదుగాడు చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత నాగశౌర్య సరసన నటించింది. బెల్లంకొండ స్పీడున్నోడులోనూ సోనారికా నటించింది. ఈడోరకం ఆడోరకంలో మంచు హీరోతో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్ కి వెళ్లింది. ఇంద్రజిత్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటించింది. నిజానికి ఈ బ్యూటీ ఆరంభం టీవీ సీరియళ్లతో పాపులరైంది. హిందీలో హరహర మహదేవ్ సీరియల్ తో సోనారిక నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఓటీటీలో అవకాశాలొస్తున్నాయని కథనాలొచ్చాయి. మరోవైపు సోనారిక సోషల్ మీడియాల్లోను స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా ఈ బ్యూటీ బికినీ ట్రీట్ యువతరంలో చర్చగా మారింది. అద్భుతమైన ఆనందాలతో పూల్ సైడ్ ప్యారడైజ్ అంటూ అందమైన బ్లూ స్విమ్ సూట్ ఫోటోగ్రాఫ్స్ ని షేర్ చేసింది. పూల్ లో ఈతకు వెళుతున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి.. సోనారిక స్లైస్-ఆఫ్-లైఫ్ సిరీస్ నో కిడ్డింగ్ లో నటించిన సోనారిక కరణ్ (రజ్జాన్) సర్ చిత్రం హిందుత్వలో నటించింది. లక్నో బ్యూటీ సోనారికకు బిజనెస్ మేన్ వికాష్ పరషార్ తో ఇంతకుముందు నిశ్చితార్థమైంది. ఈ జంట ఫోటోలు కూడా అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. తొమ్మిదేళ్ల ప్రేమాయణం తర్వాత సోనారిక తన చిరకాల ప్రియుడు వికాస్ పరాశర్‌ను 2024 ఫిబ్రవరి 18న వివాహం చేసుకుంది. రణతంబోర్‌లోని నహర్‌గఢ్ ప్యాలెస్‌లో హిందూ సాంప్రదాయంలో ఈ జంట వివాహం జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి.



# గోలీమార్ కాంబో క్రేజీ !



కానీ ఇద్దరి కాంబోలో సినిమాకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ దాదాపుగా పూర్తి అయింది. పూరి జగన్నాథ్ దర్శకుడిగా ఎన్ని ఫ్లాప్స్ తీసినా ఆయనకంటూ ప్రత్యేకమైన అభిమానులు ఉన్నారు. ఆయన సినిమాలను ఇష్టపడే వారు ఉంటారు. అలాంటి డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ ప్రస్తుతం చేయబోతున్న సినిమా ఏంటి అనే ఆసక్తి అందరిలోనూ ఉంది. డబుల్ ఇస్మార్ట్ డిజాస్టర్‌తో పూరి జగన్నాథ్ తదుపరి సినిమా విషయంలో చాలా ఆలోచనలు చేసినట్లు తెలుస్తోంది. హిందీలోనూ పూరి సినిమా ఉంటుందనే వార్తలు వచ్చాయి. చివరకు గోపీచంద్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా ఓకే అయింది. ఇప్పటి వరకు అధికారికంగా సినిమా ప్రకటన రాలేదు. కానీ ఇద్దరి కాంబోలో సినిమాకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ దాదాపుగా పూర్తి అయింది. గోపీచంద్ సైతం చాలా కాలంగా సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్నాడు. దశాబ్ద కాలంలో గోపీచంద్ సినిమాలు థియేటర్‌లో ఎన్నో విడుదల అయ్యాయి. కానీ వాటిల్లో మంచి వసూళ్లు రాబట్టిన సినిమాలు ఎన్ని అంటే మాత్రం చెప్పడం కష్టమే. అలాంటి పరిస్థితుల్లో ఉన్న గోపీచంద్ ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమాను చేసేందుకు కమిట్ కావడం చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరి కాంబోలో గతంలో 'గోలీమార్' అనే సినిమా వచ్చింది. ప్రముఖ నిర్మాత వీరి కాంబో సినిమాను నిర్మించేందుకు రెడీగా ఉన్నారు. త్వరలనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించేందుకు గాను రెడీ అవుతున్నాయి. ఈ సినిమా నిర్మాణంలో పూరి జగన్నాథ్, ఛార్మి సైతం భాగస్వామ్యులు కానున్నారనే వార్తలు వస్తున్నాయి.

# చీరలో అనసూయ మాయ



సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా అనసూయ భరద్వాజ్ కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని చెప్పవచ్చు. రెగ్యులర్ ఆమె గ్లామరస్ ఫొటో షూట్స్ తో తన క్రేజ్ ను పెంచుకుంటోంది. రీసెంట్ గా అనసూయ భరద్వాజ మరోసారి తన అందం, స్టైల్ తో అభిమానులను ఆకట్టుకుంటోంది. తెలుపు రంగు చీరలో డిజైనర్ డ్రెస్ తో ఆమె ఇచ్చిన హావభావాలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సింపుల్ లుక్ లో కూడా ఈ స్థాయిలో అందంగా కనిపించడమే అనసూయ స్పెషాలిటీ అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ లో అనసూయ తళుక్కున మెరిసిపోతూ కనిపిస్తోంది. తెల్ల చీరపై ఆరంజ్ బోర్డర్ తో సాంప్రదాయ హంగులను కలిపిన ఆవుట్ ఫిట్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తోంది. నవ్వుతూ ఇచ్చిన పొజ్ లో అనసూయ గ్రేస్ ఫుల్ గా కనిపిస్తోంది. ఇయరింగ్ లు, వాచ్ తో తన స్టైల్ కు మరింత అందం చేర్చుకుంది. అనసూయ ఈ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగానే లైక్ ల వర్షం కురుస్తోంది. "మీ స్పీడ్ కంటే మీ డైరెక్షన్ చాలా ముఖ్యం" అంటూ ఇచ్చిన క్యాప్షన్ మరింత ఆకర్షణగా నిలిచింది.

# 2 టోపీలు.. 2 ట్రోఫీలు

పాక్ తో మ్యాచ్ కు ముందు



బూమ్

బూమ్ బుమ్రా టి20 ప్రపంచ కప్ విజయం సహా 2024లో అద్భుతంగా రాణించిన బుమ్రాను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) 'క్రికెటర్ ఆఫ్ ద ఇయర్', టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' గా ఎంపిక చేసింది. టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చాంపియన్స్ ట్రోఫీ జరుగుతున్న దుబాయ్ మైదానంలో మెరిశాడు. పాకిస్థాన్ తో మ్యాచ్ కు ముందు టీమ్ సభ్యులతో కలివిడిగా కనిపించాడు. మ్యాచ్ లో మనదే గెలుపని హుషారు పరిచాడు. స్టార్ పేసర్ ను చూసిన అభిమానుల ఆనందానికైతే హద్దే లేదు.. అరె అదేంటి..? అసలు బుమ్రా జట్టులోనే లేడు కదా..? గాయంతో టీమ్ కు దూరమయ్యాడు కదా..? అతడు దుబాయ్ కి ఎందుకొచ్చాడు..? జట్టుతో ఎలా కలిశాడు..? ఇవి కదా మీకు వస్తున్న సందేహాలు..? అవును మీ డౌట్లు నిజమే. కానీ, అందులో ఓ మెలిక ఉంది. కోహ్లీ చేసినపని.. అనుష్క రియాక్షన్ వైరల్ వెన్నుగాయంతో బుమ్రా టీమ్ ఇండియాకు దూరమైన సంగతి తెలిసిందే. అతడు ప్రస్తుతం కోలుకుంటున్నాడు. దీంతో ఇంగ్లండ్ తో స్వదేశంలో జరిగిన సిరీస్ లకు ఎంపిక చేయలేదు. మ్యాచ్ విన్నర్ కాబట్టి చాంపియన్స్ ట్రోఫీకి కచ్చితంగా తీసుకుంటారని భావించినా, అదీ సాధ్యం కాలేదు. కానీ, బుమ్రా ట్రోఫీ జరుగుతున్న దుబాయ్ లో ప్రత్యక్షమయ్యాడు. ఎందుకంటే..? బుమ్రా 2024లో విశేషంగా రాణించిన సంగతి తెలిసిందే. 2022లో గాయపడిన అతడు 2023 లో జరిగిన వన్డే ప్రపంచ కప్ నకు కొద్దిగా ముందు అందుబాటులోకి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో 30కి పైగా వికెట్లు తీసి అద్భుతంగా రాణించాడు. కానీ, చివరి టెస్టు సందర్భంగా బ్యాడ్ లక్ వెంటాడింది. మళ్లీ గాయపడడంతో జట్టుకు దూరమయ్యాడు. 300.. మరొక్క అడుగే.. కోహ్లీ ముందు అరుదైన రికార్డు టి20 ప్రపంచ కప్ విజయం సహా 2024లో అద్భుతంగా రాణించిన బుమ్రాను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) 'క్రికెటర్ ఆఫ్ ద ఇయర్', టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' గా ఎంపిక చేసింది. అంతేకాదు.. 2024 ఐసీసీ టెస్టు, టీ20 జట్లలోనూ బుమ్రాకు చోటు దక్కింది. దీంతో క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ కు గాను ట్రోఫీలు, 2024 టెస్టు, టి20 టీమ్ మెంబర్ అయినందుకు టోపీలు అందుకునేందుకు బుమ్రా దుబాయ్ వచ్చాడు. సరిగ్గా పాక్ తో మ్యాచ్ కు ముందు టోపీలు, ట్రోఫీలు తీసుకునేందుకు బుమ్రా రావడంతో అభిమానుల్లో జోష్ కనిపించింది. దీనికిముందు వార్మప్ డ్రిల్స్ సందర్భంగా టీమ్ ఇండియా సహచరులను కలిశాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com